بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ    نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ    وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡدِ

وَلَقَدۡ نَصَرَکُمُ اللّٰہُ بِبَدۡرٍ وَّاَنۡتُمۡ اَذِلَّۃٌ (ఆలె ఇమ్రాన్:124)

సంపాదకులు: సయ్యద్ రసూల్ నియాజ్

ఉపసంపాదకులు: ముహమ్మద్ అక్బర్

# బదర్

తెలుగు వార పత్రిక

Weekly BADAR Qadian Telugu

సంపుటి 5

సంచిక 37

వార్షిక చందా 500/-రూ॥

www.akhbarbadrqadian.in

10 సెప్టెంబర్ 2020, 21 మొహర్రం 1442, హి.ఖ 10 తబూక్ 1399, హి.శ.

## అహ్మదియ్యా వార్తలు

సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్, అల్లాహ్ తాలా దయతో క్షేమంగా యున్నారు. **(అల్ హందులిల్లాహ్)**

జమాఅత్ సభ్యులు హుజూరె అన్వర్ గారి ఆయురారోగ్యముల కొరకు, ఉన్నత ఆశయ సాధనాల కొరకు, వారి ప్రత్యేక రక్షణ కొరకు దుఆలు చేయగలరు. అల్లాహ్ తాలా హుజూర్ ను అనుక్షణం రక్షించుచూ దైవదూతలతో సహాయ, సహకారములు అందించుగాక! *(ఆమీన్).*

اَللّٰھُمَّ اَیِّدۡ اِمَامَنَا بِرُوۡحِ الۡقُدُسِ
وَبَارِکۡ لَنَا فِیۡ عُمُرِہٖ وَاَمۡرِہٖ

## పవిత్ర ఖుర్ఆన్ బోధనలు

وَالَّذِیۡنَ اٰمَنُوۡا وَعَمِلُوا الصّٰلِحٰتِ سَنُدۡخِلُھُمۡ جَنّٰتٍ تَجۡرِیۡ مِنۡ تَحۡتِھَا الۡاَنۡھٰرُ خٰلِدِیۡنَ فِیۡھَاۤ اَبَدًا (النساء:58)

" విశ్వసించిన వారికి, సత్కృతులు చేయువారికి మేము తప్పక పంట కాలువలతో కళ కళలాడు స్వర్గముల లోనికి ప్రవేశము కలిగింతుము. వారు వాటిలోనే ఎల్లప్పుడు ఉందురు.
(నిసా: 58)

**మనస్ఫూర్తిగా గుర్తుంచుకోవలసిన విషయ మేమనగా, ఏ విధముగానైతే ఖానా కఅబాలో నల్లటి రాయిని ప్రతిష్టించడం జరిగినదో, అదే విధముగా మానవుని చాతిలో కూడ హృదయంను ఏర్పర్చడం జరిగింది. ఒకానొక కాలంలో ఖానా కఅబాలో కూడ అవిశ్వాసులు విగ్రహాలను ప్రతిష్టించారు.**

**ఉపదేశము: హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం**

మనస్ఫూర్తిగా గుర్తుంచుకోవలసిన విషయ మేమనగా, ఏ విధముగానైతే ఖానా కఅబాలో నల్లటి రాయిని ప్రతిష్టించడం జరిగినదో, అదే విధముగా మానవుని చాతిలో కూడ హృదయంను ఏర్పర్చడం జరిగింది. ఒకానొక కాలంలో ఖానా కఅబాలో కూడ అవిశ్వాసులు విగ్రహాలను ప్రతిష్టించారు. ఆకోణంలో చూసినచో ఖానా కఅబాకు నేటి వైభవం సంతరించుట అసాధ్యముగా కనిపించుచుండెను. కాని సాధ్యమైనది. అల్లాహ్ తఅల దానిని ఒక భయపెట్టు వాడికి ప్రతిరూపంగా నిలిపినాడు. కావున మానవ హృదయంను కూడ అట్టి నల్లటి రాయికి ప్రతీకగా పోల్చుతూ అతని చాతిని ఖానా కఅబాకు ప్రతిరూపంగా వర్ణించడం జరిగింది. కావున అట్టి కఅబా గృహము (హృదయం)లో కల్గు దైవస్మరణ రహిత ఆలోచనలు విగ్రహాలను పోలినవై యుండును. వైభవోపేతమైన మక్కా నగరంలోకి మన దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం 10వేల మంది పరిశుద్ధ సైనికులతో ప్రవేశించి, విజయాన్ని సాధించినప్పుడు అట్టి విగ్రహారాధనల పరంపర అంత మొందినది. ఆ 10వేల మంది అనుచరులను పూర్వ గ్రంథాలలో దైవదూతలుగా పేర్కొనడం జరిగింది. నిజానికి వారి వైభవం దైవదూతల వైభవంను పోలినట్లే యుండెను. ఎందుకనగా మానవ శక్తి సామర్థ్యములు ఒక విధముగా దైవదూతల స్థాయినే కల్గియుండును. అందుకు కారణం దైవదూతల వైభవంను గూర్చి యఫ్అలూన మా యుఅ మరూన్ (అన్నహల్:51) అని పేర్కొనబడింది. కావున అట్టి వైభవం మానవ శక్తి సామర్థ్యములకు కల్పించబడ్డాయి. అనగా వాటికి ఏ ఆదేశం నిచ్చినను అవి వెంటనే ఆచరించి తీరుతాయి. ఈ విధముగా మానవ శక్తియుక్తులు మానవ ఆదేశాలకు లోబడి ఉంటాయి. కావున విగ్రహారాధనను నామరూపాలు లేకుండా నాశనం చేయుటకు ఏ విధము గానైతే యుద్ధం చేయవలసి వచ్చిందో అదే విధముగా దైవ స్మరణ స్థితికోసం పోరాడవలసి ఉంటుంది. ఇందుకు సైన్యం మనస్సును పవిత్రం చేసుకోవడం వలన లభిస్తుంది. మనస్సును పవిత్రం చేసుకున్నవారికే విజయం చేకూరు తుంది. కావున ఈ విషయాన్ని ఖద్ అఫ్లహ్ మన్‌జక్కా హా (అశ్శంష్: 10) అని పవిత్ర ఖుర్ఆన్‌లో మరియు ఒకవేళ మనస్సును పవిత్ర పర్చుకున్నచో శరీరం మొత్తం కూడ సంస్కరించ బడుతుంది అని హదీస్ షరీఫ్‌లో తెలుపడం జరిగింది. అందుకే కనులు, చెవులు, చేతులు, కాళ్ళు, నాలుక వంటి మొ॥ అవయవాలు నిజానికి మనస్సులో కలిగే ఆలోచనలకు అనుగుణముగానే నడుచు కుంటాయి. ఒక ఆలోచన మనస్సులో కలుగగానే అందుకు సంబంధించిన అవయవం ఆ పనిని వెంటనే చేసుకుంటూ పోవుటకు సిద్దపడుతుంది. ఇది ఎంతోగొప్ప సత్యం. (మల్ఫూజాత్ సంపుటి 1, పుట 172, ఖాదియాన్ 2018).

మహిళలను గౌరవించడం, వారి హక్కులను నెరవేర్చడం, వారి విశిష్టతలను వివరించడం మొ॥ అంశాలను గూర్చి వారు(స) పేర్కొన్న దానిలో 10 వంతు కూడ మరే ఇతర ధార్మిక స్థాపకులు పేర్కొనలేదని చరిత్రయే సాక్షమిస్తున్నది.

అదే విధముగా వితంతువుల హక్కులను గూర్చి తెల్పుచూ అల్లాహ్ తాలా పవిత్ర ఖుర్ఆన్‌లో ఈ విధముగా తెలుపెను. ఫ అన్ కి హుల్ అయామ మిన్‌కుం (అన్నూర్:33). మీ మధ్యలో ఉన్న వితంతువులకు వివాహం చేయుము.

వితంతువులలో మరల వివాహం చేసుకొను వయస్సు గలవారికి వివాహం చేయమని ఆదేశిస్తూ ఇస్లాం ధర్మము వితంతువులపై కూడ ఎంతో ఉపకారం చేసినది. హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంనకు పూర్వం వితంతువుల వివాహంను గూర్చి ఎవరు ఆలోచించలేదు. కాని హజ్రత్ ముహమ్మద్ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఈ ఆదేశమును ఆచరించి ప్రపంచములో ఆదర్శమూర్తిగా నిలిచిరి. వారు వివాహమాడిన వారిలో కేవలం ఒక్కరు మాత్రమే కన్య, మిగితా వారందరు వితంతువులే. ఒక పవిత్రమైన, ప్రశాంతమైన సమాజ నిర్మాణం కోసం వారు (స) ఎంతటి అద్భుతమైన బోధనలను బోధించిరో చూడడండి. ఇస్లాం ధర్మముపై ఆలోపణలు చేయు వారు ఇలాంటి అద్భుతమైన బోధనలను గూర్చి క్షుణ్ణముగా అధ్యాయణం చేయాలి. ప్రత్యేకించి పూర్వం కాలపు దురాచారలను గూర్చి అధ్యాయణం చేయాలి. గతంలో వితంతువులను దుశ్శకునంగా భావిస్తూ, వారిని హేళన చేస్తుండగా వాటిని నుండి కాపాడుకొనుటకు వారు తమ భర్తల చితిలో ఆత్మర్పణం చేసుకొని తనువు చాలించేవారు. నేడు కూడ వారి పరిస్థితి దయానీయముగానే యున్నది.

మరల మహిళలపై ఇస్లాం చేసిన ఉపకారమేమనగా, భర్తలు తమ భార్యలకు ఒక నిర్ధిష్ట మూల్యంను చెల్లించాలని నిర్ధేశించింది. దానినే ఇస్లాం భాషలో మెహర్ ( కన్యా శుల్కం) అందురు. దీనిని చెల్లించుట ప్రతి భర్త బాధ్యత. గత సంచికలో పేర్కొనట్లుగా మెహర్ (కన్యా శుల్కం) మూల్యంగా జమాఅత్ అహ్మదియ్య రెండవ ఖలీఫా హజ్రత్ మిర్జా బషీరొద్దిన్ మహమూద్ అహ్మద్ గారు 6 నెలల సంపాధన నుండి ఒక సంవత్సరపు సంపాధనను చెల్లించవలెనని సూచించిరి. ఇస్లాం ధర్మము ఈ మెహర్ (కన్యా శుల్కం) ను చెల్లించు విషయంలో ఏ విధముగానైతే అప్పును చెల్లించుటకు తాపత్రయం చూపెదరో అదే విధముగా మెహర్‌ను చెల్లించుటలో కూడ తాపత్రయం చూపవలెనని ఆదేశించినది. మెహర్ భార్య హక్కు, కావున ఆ ధనమును

జమీల్ అహ్మద్ నాసిర్, ప్రింటర్ పబ్లిషర్ గారు ఫజ్లె ఉమర్ ప్రింటింగ్ ప్రెస్ ఖాదియాన్‌లో ముద్రించి అఖ్బారె బదర్ ఖాదియాన్ కార్యాలయము నుండి ప్రచురించిరి. ప్రోపరైటర్, నిగ్రాన్ బదర్ బోర్డ్ ఖాదియాన్

ఆమే తన ఇష్టానుసారంగా ఖర్చు చేసుకోవచ్చును. ఒకవేళ భర్త మెహర్ చెల్లించకుండా అర్ధాంతరంగా చనిపోయినచో, అట్టి ధనమును అప్పును తీర్చునట్లుగానే భర్త ఆస్థిలో నుండి మెహర్ ధనమును భార్యకు చెల్లించవలసి ఉంటుంది. మెహర్ నిర్ణయించడంలో ఎన్నో ప్రయోజనాలు గలవు. కొన్ని సమయాలలో ఈ ధనము భార్యకు అతి పెద్ద తోడుగా ఆధారమిస్తుంది. మెహర్‌ను తప్పక చెల్లించాలని పవిత్ర ఖుర్ఆన్‌లో ప్రత్యేక శ్రద్ధను కనబర్చడం జరిగింది. అల్లాహ్ తాలా ఈ విధముగా తెల్పినాడు: “వ ఆతున్నిసాఅ సదుఖాతి హిన్న నిహ్‌లతన్” (నిసా:5). మీ మహిళలకు మనస్పూర్తిగా మెహర్‌ను చెల్లించండి.

**అనువాదము:** ఒకవేళ మీరు వారితో ప్రయోజనము పొందినచో వారికి నిర్ణయించిన మెహర్‌ను తప్పక చెల్లించుము. ఈ మెహర్‌ను నిర్ణయించిన తరువాత ఇరువురు పరస్పరం ఒక అంగీకారంతో పెంచుకున్నను, తగ్గించుకున్నను మీకు ఎలాంటి పాపము అంటదు. అల్లాహ్ సర్వజ్ఞుడు, వివేకుడు.

మహిళల పూర్తి బాధ్యతలను పురుషులే చేపట్టాలని ఆదేశించి ఇస్లాం ధర్మము స్త్రీలపై మరొక ఉపకారం చేసినది. గృహ సంబంధ ఖర్చులుగాని, మరే ఇతర కుటుంబ ఖర్చులకు మహిళలను బాధ్యుతురాల్లను చేయలేదు. నేడు పశ్చిమ దేశాలలో మహిళలు కూడ తప్పక సంపాదించ వలసిన పరిస్థితి. దాని మూలముగా కుటుంబ వ్యవస్థ అంతయూ చిన్నా భిన్నమైనది. జీవితంలో మనశ్శాంతి, ప్రశాంతత కనుమరుగైనాయి. పిల్లల పెంపకం విషయంలో, వారి శిక్షణ విషయంలో చాలా పెద్ద సమస్య వచ్చిపడింది. కాని ఇస్లాం ఒక భార్యతో పిల్లల పెంపకం, వారి శిక్షణ విషయంలో ప్రత్యేక శ్రద్ధ చూపమని ఆదేశించడం జరిగింది. అంతేగాకా భర్తకు సహకరిస్తూ, అతని సంపదనను కాపాడమని కోరడం జరిగింది. మరల అల్లాహ్ తాలా ఈ విధముగా తెలుపెను. “ **అర్రిజాలు ఖవ్వామూన అలన్నిసాయి బిమా ఫజ్జలల్లాహు బఅజహుం అలా బఅజిన్ వ బిమా అన్‌ఫకూ మిన్ అమ్‌వాలి హిమ్.**” (నిసా: 35) అనగా, పురుషులు మహిళల సంరక్షకులు, ఈ ప్రాధాన్యత వలన అల్లాహ్ తాలా కొందరిపై కొందరికి ఆధిపత్య మునిచ్చెను. తన ధనమును వారిపై ఖర్చు చేయుచున్నందున కూడ.

వివాహ సమయంలో పురుషుని అంగీకారముతో పాటు, మహిళల అంగీకారమును పరిగణలోకి తీసుకోవాలని సూచిస్తూ ఇస్లాం ధర్మము మరల మహిళలపై ఉపకారం చేసింది. కేవలం మహిళలను కాపాడుటకు, వారిని కష్టాల నుండి రక్షించుటకు మాత్రమే ఈ విధముగా ఆదేశించడమైనది. ఈ ఆదేశము ప్రకారము ఏ తండ్రి కూడ తన కూతురు అంగీకారము లేకుండా తనకు నచ్చిన చోట తన కూతురు వివాహం చేయలేదు. మొత్తానికి వివాహ విషయంలో ఏ తండ్రి కూడ తన కూతురుని బలవంతముగా ఒప్పించలేదు. అమ్మాయి కూడ తన తండ్రి అనుమతి లేకుండా తనకు ఇష్టము వచ్చిన చోట వివాహం చేసుకోలేదు. క్షుణ్ణముగా పరిశీలించినచో ఇస్లాం బోధనలు ఎంతటి వివేకంను కల్గి యున్నవో మనకు అర్థమవుతుంది. ఎంతో విజ్ఞతతో ఇస్లాం ధర్మము మహిళల హక్కులను కాపాడుతూ వచ్చింది. సుబ్ హానల్లాహ్.

జమాఅత్ అహ్మదియ్య రెండవ ఖలీఫా హజ్రత్ మిర్జా బషీరొద్దిన్ మహమూద్ అహ్మద్ గారు ఈ విధముగా తెల్పిరి: “ ఏ మహిళ తన తల్లి దండ్రలు అనుమతి లేకుండా వివాహం చేసుకోరాదని చెప్పిన ఇస్లాం ధర్మ ఆదేశము తనలో ఎన్నో లాభాలను కల్గి ఉంది. కొందరు యువ మోసాగాళు ృ తమ రూపు రేఖలు, పద్ధతులు, వేషాధరణతో సంపన్న కుటుంబాల అమ్మాయిలను ఆకర్షించి వివాహం చేసుకున్న ఉదాహరణలు యూరప్ వంటి సంపన్న దేశాలలో కొన్ని వేల సంఖ్యలో మనకు లభిస్తాయి. ఆ తరువాత కాలంలో వాటి దుష్పరిణామాలు కూడ బహిర్గతమైనాయి. మహిళలపై దౌర్జన్యము చేయాలని లేదా వారి హక్కులను కాల రాయాలనే ఉద్ధేశముతో ధర్మ శాస్త్రము ఈ ఆదేశమును ఆదేశించలేదు. ఏ ఏ మార్గాలలో మహిళలకు నష్టము వటిల్లునో ఆయా మార్గల నుండి వారిని రక్షించడమే ధర్మ శాస్త్ర లక్ష్యం. అదే విధముగా ఏ ఏ మార్గాలలో మహిళలకు నష్టము వాటిల్లదో ఆయా మార్గలను అనుసరించుటకు మహిళలకు అల్లాహ్ తాలా అనాది నుండే స్వేచ్ఛను కల్పించినాడు. కావున పవిత్ర ఖుర్ఆన్ ఆదేశించిన విషయాలలో ఎంతో వివేకం, విజ్ఞత గలదు. ఒకవేళ ప్రపంచము ఆయా ఆదేశాలకు భిన్నముగా నడుచుకుంటున్నచో అందుకు తగిన నష్టాలను మూల్యముగా చెల్లించుకొనుచున్నది. కావున ఇస్లాం ఆదేశాలకు భిన్నముగా నడుచుకోవడం ప్రయోజనకరం కాదనడానికి ఇదే చక్కటి ఉదాహారణ.”

**(తఫ్సీరే కబీర్ సంపుటి 2, పుట 513)**

మరల ఇస్లాం ధర్మము పురుషులకు తలాక్ ఇచ్చుటకు అనుమతి ఇచ్చినట్లే మహిళలకు కూడ ఖులహ్ తీసుకొనుటకు అనుమతి నిచ్చి వారికి ఉపకారం చేసింది. ఖులహ్ విధానంలో కూడ మహిళల పూర్తి హక్కులను ఇస్లాం ధర్మము కాపాడింది.

అదే విధముగా భర్తల ఆస్థిలో భార్యలకు వాటాను కేటాయించి ఇస్లాం ధర్మము మరల మహిళలపై ఉపకారం చేసింది. “ **వల హున్న ర్రుబూఉ మిమ్మ తరక్తుం ఇన్ లం యకూల్లకుం వలదున్, ఫ ఇన్ కాన లకుమ్ వలదున్ ఫలహున్న స్సుమును మిమ్మా తరక్తుం మిం బాఅది వసియ్యతిన్ తూసూన బిహా అవ్ దైనిన్**” (నిసా:13). అనగా ఒకవేళ మీ ఇరువురికి సంతానం లేనిచో మీ భార్యలకు మీరు విడిచి వెళ్ళిన ఆస్థిలో నుండి నాలుగవ వంతు లభించును. ఒకవేళ మీకు సంతానం ఉన్నచో మీరు విడిచి వెళ్ళిన ఆస్థిలో నుండి మీ భార్యలకు 8 వంతు లభించును. ఈ భాగములు మీ వీలునామ మరియు మీ అప్పులు చెల్లించిన తరువాత మిగులు ఆస్థిలో నుండి చెల్లించబడును.

ఇస్లాం ధర్మము ఒకవేళ భార్యలకు విడాకులు ఇచ్చినచో వారితో అనుచితముగా వ్యవహరిస్తూ, వారికి ప్రయోజనములు చేకూర్చమని కఠినముగా ఆదేశించడమైనది. అన్ని రకాల కఠినత్వంల నుండి దురుసు వ్యవహారల నుండి దూరముండవలెనని కూడ హెచ్చరించినది.

మూర్ఖత్వపు కాలములో అరబ్‌లలో “ఏలా” మరియు “జహార్” అనే రెండు విచిత్ర దురాచారములు ఉండేవి. వీటి ద్వారా భర్తలు వారి భార్యలకు పూర్తిగా విడాకులు ఇచ్చేవారు కాదు, వారితో జీవితం గడుపేవారు కాదు. వారిని వారి ఆధీనంలో ఒక స్థిరాస్థిగా ఉంచుకునే వారు. ఏలా ను గూర్చి బఖ్రాహ్ అధ్యాయములోని 227వ సూక్తిలో గలదు, అదే విధముగా జహార్ గూర్చి ముజాదిలా అధ్యాయములోని 3, 4వ సూక్తిలో గలదు.

మూర్ఖపు కాలములో మహిళలను వదిలి వేయు విధానం గల ఈ రెండు దురాచారములను అల్లాహ్ తాలా రద్దుపర్చినాడు. ఈ విధముగా ఇస్లాం ధర్మము మహిళలకు అన్యాయం జరుగకుండా, వారిపై దౌర్జన్యం చేయకుండా అన్ని మార్గాలను మూసివేసి వారికి ఉపకారం చేసెను.

ఇస్లాం ధర్మము సత్కార్యముల వలన లభించు ఉన్నత స్థాయిని, ఉన్నత శ్రేణిని పొందుటలో స్త్రీ, పురుషుల మధ్య ఎలాంటి తారతమ్యాలను ఏర్పాటు చేయలేదు. ఈ విషయంను గూర్చి అల్లాహ్ తాలా ఇట్లు తెలుపెను. إِنَّ أَكْرَمَكُمْ عِنْدَ اللَّهِ أَتْقَاكُمْ (**అల్ హుజరాత్: 14**). అనగా మీలో అత్యధికముగా నిష్టాపరతను పాటించే వారే అల్లాహ్ దృష్టిలో అందరి కన్న ఎక్కువ గౌరవనీయులు. అంతేగాకా ఒక విశ్వాసి స్థాయిని ఫిర్ఆన్ భార్య ఆసియా, మరియు హజ్రత్ ఏసు క్రీస్తు తల్లి హజ్రత్ మరియమ్ గార్లతో సమానముగా పోల్చిన ధర్మము కేవలం ఇస్లాం ఒక్కటే. **(తహరీమ్:12-13).**

ఇప్పుడు భార్యలతో మర్యాదగా వ్యవహరించు విషయమును గూర్చి హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి కొన్ని హదీసులను మీ ముందు ప్రస్తావించెదము. ఆః హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఈ విధముగా తెల్పిరి: **ఖైరుకుం, ఖైరుకుం లి అహలిహి, వ అనా ఖైరుకుం లి అహలి** మీ భార్యలతో ఉత్తమముగా వ్యవహరించే వారే మీలో ఉత్తములు. ఉత్తమముగా వ్యవహరించే మీ అందరి కన్న ఎక్కువ ఉత్తమముగా నేను వ్యవహరిస్తాను కావున నేనే అత్యున్నత ఉత్తముడిని.

హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ ఉమర్ రజియల్లాహ్ అనుహు కథనం ప్రకారం ఆః హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లు తెల్పిరి: ప్రపంచము సుందరమైన సాధనముల సంత, ఒక పురుషుని కోసం అతి సుందరమైన సాధనం సద్గుణములు, సత్ప్రవర్తన గల భార్య. (తరువాత భాగం)

# జుమా ప్రసంగము

ఈ రోజు ఆగష్టు 7వ తేది. జమాఅత్ అహ్మదియ్యా యూ.కే ప్రణాళిక ప్రకారం ఈ రోజు యు.కే జల్సా సాలానా యొక్క మొదటి రోజు. కాని ప్రపంచ వ్యాప్తముగా వ్యాపించినటు వంటి ఈ వైరస్ కారణం వలన ఈ సంవత్సరము ఈ జల్సా సాలానా నిర్వహించబడడం లేదు. అల్లాహ్ తాలా త్వరగా పరిస్థితులను మెరుగు పరుచుగాకా!. మనం సాంప్రదాయబద్ధముగా పూర్వ వైభవంతో మరల ఈ జల్సా సాలానాను నిర్వహించుకొను భాగ్యమును పొందుదుముగాకా!,

“ ఇస్లాం ఒక్కటే సజీవమైన ధర్మము. ఈ ధర్మానికి వసంత ఋతువు పదే పదే వస్తుంది. ఈ ధర్మపు వృక్షములు ఎల్లప్పుడు పచ్చదనంతో నిండి ఉంటాయి. తీయ్యని, రసభరితమైన ఫలాలను అందిస్తుంటాయి. ఈ ధర్మానికి కాకుండా మరే ధర్మానికి ఇలాంటి ప్రత్యేకత లేదు. ఒకవేళ ఈ ధర్మములో నుండి ఈ ప్రత్యేకతను తీసివేసినచో ఈ ధర్మము కూడ నిర్జీవ ధర్మముగానే మిగిలిపోతుంది. కాని అలాజరుగదు. ఎందుకనగా, అది ఎల్లప్పుడు సజీవముగా ఉండునట్టి ధర్మము. అన్ని కాలములలో దాని సజీవత్వానికి అల్లాహ్ తాలా సాక్ష్యాన్ని ఇస్తూనే వచ్చాడు. కావున ఆ క్రమంలోనే ఈ కాలంలో ఈ పరంపరను అతడు ప్రారంభించాడు. తద్వారా ఇస్లాం ధర్మము సజీవ ధర్మమని నిరూపించ బడును. ఫలితముగా దైవత్వం కూడ వ్యాప్తిచెందును. పాపములను, మలినము లను భస్మము చేయునట్టి నమ్మకము వారిలో జనించును. పవిత్రత, పరిశుద్ధతలు వ్యాప్తిచెందును.

కావున ఆ క్రమంలోనే ఈ కాలంలో ఈ పరంపరను అతడు ప్రారంభించాడు. తద్వారా ఇస్లాం ధర్మము సజీవ ధర్మమని నిరూపించ బడును. ఫలితముగా దైవత్వం కూడ వ్యాప్తిచెందును. పాపములను, మలినము లను భస్మము చేయునట్టి నమ్మకము వారిలో జనించును. పవిత్రత, పరిశుద్ధతలు వ్యాప్తిచెందును.

సెనిగాల్ నుండి మన అమీర్ గారు ఈ విధముగా వ్రాసారు: తాంబా కొండా అనే రీజన్‌లోని ఒక గ్రామానికి మన ప్రచార బృంద సభ్యులు చేరుకున్నారు. అక్కడికి చేరుకున్నాక అక్కడ ఉన్నటు వంటి తేజానియా మరియు మురీదియా అనే రెండు వర్గాల మధ్య మొదటి నుండే చర్చలు జరుగుతున్నాయని తెలుసుకున్నారు. అక్కడి ఇమాం గారు మన బృంద సభ్యులలో ఒకరితో “ఈ రెండు వర్గాల వారు అసత్యులు, ఒక స్వచ్ఛమైన ఇమాం అవతరించెదరనే విషయాన్ని మేము విన్నాము. కావున మేము వారి కొరకు ఎదురు చూస్తున్నాము. మేము వారిని స్వీకరించెదము” అని తెల్పినారు.

ఖుర్‌ఆన్ మజీద్ మరియు జమాఅత్ లెటరేచర్స్‌లతో కూడిన ప్రదర్శన శాలను నిర్వహించడం జరిగింది. ఇప్పటి వరకు అందిన నివేదికల ప్రకారం 7 వేల 5 వందల 40 ప్రదర్శన శాలల ద్వారా మూడు లక్షల 43 వేల మంది వరకు ఇస్లాం సందేశాన్ని చేరవేయడం జరిగింది. ఈ సంవత్సరం ప్రపంచం మొత్తం మీద 1850కు పైగా వివిధ భాషలలో అనువదించబడిన పవిత్ర ఖుర్‌ఆన్‌ను బహుమానంగా అతిథులకు అందించడం జరిగింది. ఇవియే గాకుండా 5వేలకు పైబడి బుక్‌స్టాల్స్ మరియు బుక్ ఫేయిర్ కార్యక్రమాల ద్వారా సుమారు 7 లక్షల 64 వేల మంది వరకు జమాఅత్ సందేశం అందించడం జరిగింది.

ఈ నివేదికలో ప్రస్తావించని అనేక విషయాలను ఇన్షా అల్లాహ్ తరువాత ప్రస్తావించెదను. ఇన్షా అల్లాహ్.

**సయ్యద్నా అమీరుల్ మోమినీన్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ 07 ఆగష్టు 2020,(07 జహూర్ 1399 హి.ష) తేదిన మస్జిద్ ముబారక్ ఇస్లామాబాద్‌లో ప్రసంగించిన జుమా ఖుత్బా.**

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهٗ لَا شَرِيكَ لَهٗ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهٗ وَرَسُولُهٗ

أَمَّا بَعْدُ فَأَعُوذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيْمِ - بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ

اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعٰلَمِيْنَ ۔ اَلرَّحْمٰنِ الرَّحِيْمِ ۔ مٰلِكِ يَوْمِ الدِّيْنِ ۔

اِيَّاكَ نَعْبُدُ وَاِيَّاكَ نَسْتَعِيْنُ ۔ اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ ۔

صِرَاطَ الَّذِيْنَ اَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ ۔

يُرِيْدُوْنَ لِيُطْفِـُٔوْا نُوْرَ اللّٰهِ بِاَفْوَاهِهِمْ وَاللّٰهُ مُتِمُّ نُوْرِهٖ وَلَوْ كَرِهَ الْكٰفِرُوْنَ ○ هُوَ الَّذِيْٓ

اَرْسَلَ رَسُوْلَهٗ بِالْهُدٰى وَدِيْنِ الْحَقِّ لِيُظْهِرَهٗ عَلَى الدِّيْنِ كُلِّهٖ ۙ وَلَوْ كَرِهَ الْمُشْرِكُوْنَ ○

అనగా: వారు తమ నోటితో ఊది అల్లాహ్ జ్యోతిని ఆర్పవలెనని తలచుదురు. కాని అల్లాహ్ తన జ్యోతిని అవిశ్వాసులు ఇష్టపడకున్నను పూర్తి చేసి తీరును. 0 విగ్రహారాధులు చెడుగా భావించినను తమ ప్రవక్త మార్గము సత్య ధర్మము నిచ్చి అతడు దానిని ధర్మమును (అన్ని రంగాలలో) పూర్తిగా జయింప జేయవలెనని అతడే పంపెను. (అస్సఫ్:9-10)

ఈ రోజు ఆగష్టు 7వ తేది. జమాఅత్ అహ్మదియ్యా యూ.కే ప్రణాళిక ప్రకారం ఈ రోజు యు.కే జల్సా సాలానా యొక్క మొదటి రోజు. కాని ప్రపంచ వ్యాప్తముగా వ్యాపించినటు వంటి ఈ వైరస్ కారణం వలన ఈ సంవత్సరము ఈ జల్సా సాలానా నిర్వహించబడడం లేదు. అల్లాహ్ తాలా త్వరగా పరిస్థితులను మెరుగు పరుచుగాకా!. మనం సాంప్రదాయబద్ధముగా పూర్వ వైభవంతో మరల ఈ జల్సా సాలానాను నిర్వహించుకొను భాగ్యమును పొందుదుముగాకా!, ప్రతి ఒక్కరు పరస్పరం కలుసుకొని ప్రేమాభిమానాలు, సోదరత్వంను పెంపొందించు కొందురు గాకా!, జల్సా సాలానా కార్యక్రమాలను ఆలకిస్తూ మన ఆధ్యాత్మిక, విజ్ఞాన స్థితి గతులను గతంలో వలే మెరుగుపర్చుకొందుము గాకా!. మొత్తానికి ఆ లోటును చాలా వరకు పూర్తి చేయుటకు ఎం.టి.ఏ ప్రయత్నిస్తుంది. ఈ క్రమంలోనే గత సంవత్సరం వివిధ దేశాలలో నేను చేసిన ప్రసంగాలను మరియు కొన్ని ప్రత్యక్ష ప్రసారాలను ప్రసారం చేసే కార్యక్రమాలను రూపొందించడం జరిగింది. ఇన్షా అల్లాహ్ ఈ కార్యక్రమాలు జమాఅత్ సభ్యుల ఆధ్యాత్మిక మరియు విజ్ఞాన పరిస్థితులను మెరుగు పరుస్తాయని నేను విశ్వసించుచున్నాను. కావున ఈ మూడు రోజులు మీ మీ గృహాలలో ఉంటూ ఈ కార్యక్రమాలను తిలకించండి. అదే విధముగా ప్రతి సంవత్సరము అల్లాహ్ తాలా జమాఅత్‌పై కురిపించునట్టి అనుగ్రహాల పరంపర నివేదికను గత సంవత్సరముది గాకుండా ఈ సంవత్సరపు నివేదికనే ఎం.టి.ఏ ద్వారా చదివి వినిపించాలనే ఆలోచన కూడ నాకు కల్గినది. తద్వారా జమాఅత్ సభ్యుల విశ్వాస స్థితి కూడ మెరుగు పడుతుంది. గత ఆరు, ఏడు నెలలుగా నెలకొన్న పరిస్థితుల కారణంగా, బయటికి వెళ్ళి ఎక్కువ స్థాయిలో చేయవలసిన పనులు ఆశించిన మేరకు జరుగకున్నను అల్లాహ్ తాలా అనుగ్రహం వలన జమాఅత్ అభివృద్ధికి తగిన స్థాయిలో నెరవేర్చబడ్డాయి. పైగా ఈ మధ్యకాలంలోనే శిక్షణ మరియు జమాఅత్ పరమైన సంబంధాలలో చాలా వరకు పటిష్టత ఏర్పడిందని అనేకులు కూడ నాకు తమ ఉత్తరాలలో వ్రాస్తున్నారు. ఈ క్రమంలోనే అనేకులు వారికి మరియు వారి పిల్లలకు జమాఅత్‌తో అనుబంధం ఏర్పడిందని లేఖలలో వ్రాస్తున్నారు. మొత్తానికి నేను నివేదికను చదివి వినిపిస్తాను అని తెల్పినాను. ఈ విషయంలో తెలియ

జేయునదేమనగా, ప్రతి సంవత్సరం జల్సా సాలానా యొక్క రెండవ రోజున ఈ నివేదికలో అధిక భాగాన్ని చదివి వినిపించేవాడిని, కాని సమయం తక్కువగా ఉండడం వలన ఆ నివేదికను పూర్తిగా వినిపించలేక పోయాము. కాని ఈ సంవత్సరము సమయం కలసి వచ్చినందున జుమా రోజు కూడ ఆ నివేదికలో కొంత భాగాన్ని వినిపించాలని నిర్ణయించాను. ఆ తరువాత మిగిలిన భాగాన్ని ఆదివారం సాయంత్రం ప్రాంగణంలో సభను నిర్వహించి ప్రత్యక్ష ప్రసారం ద్వారా వినిపించాలని నిర్ణయించాము. కావున నేటి జుమాలో మరియు ఆదివారం సాయంత్రం నాటి కార్యక్రమములో నివేదికను పూర్తి స్థాయిలో చదివి వినిపించలేక పోవచ్చును, కావున ఇన్షా అల్లాహ్ విశ్వాస భరితమైన సంఘటణలన్నింటిని వినిపించుటకు ప్రయత్నించెదము. ఇన్షా అల్లాహ్.

ఈ నివేదికలోని విశ్వాస భరిత సంఘటణలను వినిపించడానికి ముందు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం గారి ఉపదేశాలలో రెండింటిని మీ ముందు చదివి వినిపించెదను. ఆ ఉపదేశాలలో నేను పఠించినటు వంటి పై సూక్తికి చెందిన వివరణ కూడ కొంత మేరకు గలదు. ఈ ఉపదేశాల ద్వారా నేడు ఇస్లాం ప్రచారం మరియు ఇస్లాం యొక్క ద్వితియ ప్రచారపు కాలం కేవలం వారి (అ)తోనే ముడిపడి యున్నదని మరియు అన్ని రకాల వ్యతిరేకతలు ఎదురైనప్పటికి కూడ వారి(అ) ద్వారా ఇస్లాం యొక్క పునరుద్ధరణ పరంపర ఇన్షా అల్లాహ్ పుష్పిస్తుంది, ఫలిస్తుంది, వ్యాపిస్తుంది అనే విషయం కూడ ఎంతో స్పష్టముగా తెలుస్తుంది. ఇది అల్లాహ్ తాలా చేసిన వాగ్దానం. ఈ వాగ్దానంను నివేదికలు మరియు విశ్వాస భరిత ఘటణల రూపంలో మీ ముందు వినిపించెదను. తద్వారా హుజూర్(అ) చేసినవి కేవలం వాగ్దానాలే కావని, వారి (అ)కి మరియు వారి (అ)జమాఅత్‌కు అల్లాహ్ తాలా సహాయ సహాకారాలు తోడున్నాయనే విషయాన్ని ఆ ఘటణలు స్వయముగా తెలుపుచున్నాయి. ఈ అభివృద్ధిని ప్రపంచంలో ఏ శక్తి కూడ అడ్డుకోలేదు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఈ విధముగా తెల్పినారు:

నాపై ఈ ఖుర్ఆన్ సూక్తి దైవవాణిగా అవతరించి సుమారుగా 20 సంవత్సరాలు అవుతుంది. **హువల్లజి అర్సల రసూలహు బిల్ హుదా వ దీనిల్ హఖ్ఖి లి యుజ్‌హిరహు అల ద్దీని కుల్లిహి** అనగా అల్లాహ్ తన సందేశహరుడిని మార్గదర్శకంతో, స్వచ్ఛమైన ధర్మముతో అవతరింప జేశాడు. తద్వారా అతడు తన ధర్మానికి ప్రపంచంపై ఆధిక్యతను ప్రసాదించును. మరల ఇట్లన్నారు. ఈ దైవవాణి ద్వారా నాకు తెలియజేసిన విషయమేమనగా, నా హస్తాల ద్వారా అల్లాహ్ తాలా ఇస్లాం ధర్మమునకు ఇతర అన్ని ధర్మాలపై విజయాన్ని చేకూర్చుటకై అల్లాహ్ తాలా నన్ను తన వైపు నుండి అవతరింప జేశాడు. ఇక్కడ గుర్తుంచుకోవలసిన మరొక విషయమేమనగా, పవిత్ర ఖుర్ఆన్‌లో ఈ సూక్తి ఒక గొప్ప భవిష్యవాణి రూపంలో పేర్కొనడం జరిగింది. ఈ భవిష్యవాణి మసీహ్ మౌవూద్ హస్తములతో పూర్తి గావించబడునని పరిశోధకులు, ఉలమాలు అభిప్రాయాన్ని కల్గియున్నారు. కావున నా కన్న పూర్వము గతించినటు వంటి దైవజనికులు మరియు దైవ జ్ఞానపరులలో ఏ ఒక్కరు కూడ ఈ భవిష్యవాణి తనను గూర్చియే చేయబడిందని పేర్కొనలేదు. అదే విధముగా పైన పేర్కొనబడిన సూక్తి నా పక్షంలో నాపై అవతరించబడిందని కూడ ఎలాంటి ప్రకటనలు చేయలేదు. కాని నా కాలం ప్రారంభమైన తరువాతే నాపై ఈ సూక్తి అవతరించినది. అంతేగాకా ఈ సూక్తిలో పేర్కొనబడిన వాడవు నీవే అని కూడ తెలుపడం జరిగింది. నీ చేతుల ద్వారానే నీ కాలంలోనే ఇస్లాం ధర్మపు వైభవం ఇతర అన్ని ధర్మాలపై బహిర్గతమవుతుందని కూడ తెలియ జేయడం జరిగింది. (తర్యాఖుల్ ఖులూబ్, రుహాని ఖజాయిన్ సంపుటి 15, పుట 231-232, అనుబంధం)

మరల వారిట్లు తెల్పినారు:

“ ఇస్లాం ఒక్కటే సజీవమైన ధర్మము. ఈ ధర్మానికి వసంత ఋతువు పదే పదే వస్తుంది. ఈ ధర్మపు వృక్షములు ఎల్లప్పుడు పచ్చదనంతో నిండి ఉంటాయి. తీయ్యని, రసభరితమైన ఫలాలను అందిస్తుంటాయి. ఈ ధర్మానికి కాకుండా మరే ధర్మానికి ఇలాంటి ప్రత్యేకత లేదు. ఒకవేళ ఈ ధర్మములో నుండి ఈ ప్రత్యేకతను తీసివేసినచో ఈ ధర్మము కూడ నిర్జీవ ధర్మముగానే మిగిలిపోతుంది. కాని అలాజరుగదు. ఎందుకనగా, అది ఎల్లప్పుడు సజీవముగా ఉండునట్టి ధర్మము. అన్ని కాలములలో దాని సజీవత్వానికి అల్లాహ్ తాలా సాక్ష్యాన్ని ఇస్తూనే వచ్చాడు. కావున ఆ క్రమంలోనే ఈ కాలంలో ఈ పరంపరను అతడు ప్రారంభించాడు. తద్వారా ఇస్లాం ధర్మము సజీవ ధర్మమని నిరూపించబడును. ఫలితముగా దైవత్వం కూడ వ్యాప్తిచెందును. పాపములను, మలినములను భస్మము చేయునట్టి నమ్మకము వారిలో జనించును. పవిత్రత, పరిశుద్ధతలు వ్యాప్తిచెందును. ” (మల్ఫూజాత్ సంపుటి 9, పుట 154-155, ఎడిషన్ 1984).

ఈ ఉపదేశములు వినిపించిన తరువాత నివేదికలోని కొంత భాగాన్ని నేను మీ ముందు వినిపించెదను.

అల్లాహ్ తాలా అనుగ్రహం వలన ఈ సంవత్సరము ప్రపంచం మొత్తం మీద పాకిస్తాన్‌ను మినహాయించి 288 నూతన ప్రదేశాలలో జమాఅత్‌ను స్థాపించడం జరిగింది. ఈ నూతన ప్రదేశాలలోనే కాకుండా సుమారు ఒక వెయ్యికి పైగా అనగా 1040 నూతన ప్రాంతాలలో మొదటి సారిగా అహ్మదియ్య జమాఅత్‌ను స్థాపించడం జరిగింది. నూతన ప్రాంతాలలో జమాఅత్‌ను స్థాపించు మరియు జమాఅత్ సభ్యులను పెంచునట్టి వ్యవహారంలో సెరలేవన్ మొదటి స్థానంలో ఉన్నది. ఈ దేశంలో 40 నూతన ప్రాంతాలలో జమాఅత్‌ను స్థాపించడం జరిగింది. దాని తరువాత కోంగో కొన్సాషా దేశం రెండవ స్థానంలో ఉన్నది. ఇక్కడ 31 నూతన ప్రాంతాలలో జమాఅత్‌ను స్థాపించడం జరిగింది. మూడవ స్థానంలో ఘానా గలదు. ఈ దేశంలో 23 నూతన ప్రాంతాలలో జమాఅత్‌ను స్థాపించడం జరిగింది. ఇవియే గాకుండా అనేక ఇతర దేశాలలో కూడ 10 నుండి 12, 8 నుండి 9 వరకు, 2 నుండి 3వరకు జమాఅత్‌లను స్థాపించడం జరిగింది. ఈ దేశాలలో గేంబియా, లైబీరియా, బెనీన్, అయివరి కోస్ట్, నైజీరియా, సెనిగాల్, గని బసావు, తంజానీయ, గని కనాకరి, నైజీరియా, టోగూ సౌతూమే, కేమ్రాన్, టర్కీ, కోంగో, బ్రెజీల్, యుగేండా మొ॥నవి గలవు.

కోంగూ కొన్సాషా నుండి మన ప్రాంతీయ మురబ్బి మరియు ముఅల్లిమ్ గారైన హమీద్ అహ్మద్ గారు ఇలా వ్రాస్తున్నారు: లోబి చాకూ అనే గ్రామానికి చెందిన ఒక సున్ని ఇమాం ఉస్మాన్ గారు ఎఫ్. ఎం రేడియోలో మన ప్రసార కార్యక్రమాలను విని మన మస్జిద్‌కు వచ్చారు. ఆపై చాలా ప్రశ్నలు అడిగి సమాధానాలను తెలుసుకున్నాడు. అందుకు వారి ఒక్కొక్క ప్రశ్నకు సంతృప్తి కరమైన సమాధానమును ఇవ్వడం జరిగింది. ఆపై వారికి సవాహేలి భాషలో అనువాదం చేసిన ఖుర్ఆన్ గ్రంథమును మరియు ఇతర జమాఅత్ లిటరేచర్‌ను కూడ అందించడం జరిగింది. ఆ పుస్తకాలను చదివిన తరువాత అల్లాహ్ తాలా అనుగ్రహం వలన వారు బైఅత్ చేసినారు. ఆపై తన గ్రామంలో జమాఅత్ సందేశాన్ని అందిస్తానని వాగ్దానం కూడ చేశారు. అల్లాహ్ తాలా అనుగ్రహం వలన వారి ప్రచారంతో ఆ గ్రామములో 20 మంది స్వచ్ఛ స్వభావికులు కూడ బైఅత్ చేశారు. ఫలితముగా ఆ గ్రామములో జమాఅత్‌ను స్థాపించడం జరిగింది.

అదే విధముగా గేంబియాకు చెందిన అమీర్‌గారు ఈ విధముగా వ్రాసారు: రమజాన్ మాసంలో గేంబియాలోని ఒక రీజన్‌కు చెందిన మన ముఅల్లిమ్ గారు మరియు అక్కడి సదర్ గారు ఒక ప్రచార కార్యక్రమమును ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమములో భాగంగా వారు ఒక గ్రామానికి వెళ్ళారు. ఆ గ్రామములో ప్రచార కార్యక్రమము నిర్వహించిన తరువాత ఆ గ్రామానికి చెందిన ఒక పెద్ద వయస్కులు “మీరు మా గ్రామానికి రావడం చాలా ఆనందముగా ఉన్నది. ఎందుకనగా మీరు నిర్వహిస్తున్నటు వంటి ఈ ప్రచార కార్యక్రమము ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి సాంప్రదాయంలో భాగము. మీరు ఈ సాంప్రదాయమును కొనసాగిస్తున్నారు. ఈ కార్యనిర్వహాణకే ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారు కూడ మదీనా వైపు ప్రస్థానం చేశారు. ఆఫ్రికన్లు ఒక ప్రత్యేక దోరణిలో సంభాషిస్తుంటారు. ఇస్లాంను వ్యాపింపజేయుటకు మక్కా నుండి ప్రస్థానం చేసి మదీనాకు చేరుకున్నారు అని ఉదాహరణను ఇచ్చారు. అదే విధముగా మీరు కూడ బయటి ప్రాంతాలకు వెళ్ళుచున్నారు. అన్ని చోట్ల ఇస్లాంను గూర్చి ప్రచారం చేస్తున్నారు. ఇది సున్నత్ విధానం. ఇస్లాంను గూర్చి ప్రచారం చేయడానికి ఇదే సరైన విధానం. అందుకే మేము మీకు స్వాగతం పలుకుచున్నాము. మీరు ఇమాం మహ్దీ అలైహిస్సలాం

గారి బోధనలను అందరికి తెలియజేస్తున్నారు. ఈ బోధనలే స్వచ్ఛమైన ఇస్లాంకు నిదర్శనం. మేమందరం విశ్వసిస్తాము. హజ్రత్ మిర్జా గులాం అహ్మద్ ఖాదియాని అలైహిస్సలాంను ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తెల్పినట్టి భవిష్యవాణి ప్రకారం ఇమాం మహ్ది అని విశ్వసించెదము అని తెల్పినారు.” అలా ఆ గ్రామములో అల్లాహ్ తాలా అనుగ్రహం వలన రెండు కుటుంబాలకు చెందిన 19 మంది బైఅత్ చేసి జమాఅత్‌లో చేరినారు.

లైబీరియాకు చెందిన అమీర్ గారు ఈ విధముగా వ్రాస్తున్నారు: మన మిష్నరి ఇంచార్జ్ గారు జుమా ప్రసంగంలో తహ్‌రీకే జదీద్ చందా యొక్క ప్రాముఖ్యతను గూర్చి వివరించడం జరిగింది. కొందరు అహ్మదీయేతరులు కూడ జుమా నమాజ్ సల్పుట కొరకు మన మిషన్‌హౌజ్‌కు వస్తుంటారు. జుమా తరువాత అహ్మదీయులు చందాలు చెల్లించుచుండగా ఒక వ్యక్తి వచ్చి తాను కూడ 50 లైబీరియన్ డాలర్లను చందాగా చెల్లించి, పేరు కూడ చెప్పకుండానే అక్కడి నుండి వెళ్ళిపోయాడు. అతనిని గూర్చి తెలుసుకొనుటకు ప్రయత్నించగా వారు ప్రక్క గ్రామానికి చెందిన వారని తెలిసింది. ఆ వ్యక్తి జుమా ప్రసంగాన్ని, త్యాగభరితమైన ఘటణలను, వాటి ప్రాధాన్యతను గూర్చి విన్నందున అతడు ప్రభావితుడైనాడు. ఫలితముగా వారు కూడ చందాను చెల్లించారు. మన మిష్నరి గారైన ముఅల్లిమ్ గారికి ఈ విషయం తెలియగా వారు వారిని కలుసుకొనుటకు ఆ గ్రామానికి వెళ్ళారు. వారికి కృతజ్ఞతలు తెల్పి, వారిని కలుస్తుండగా ఆ గ్రామానికి చెందిన మరి కొందరు వ్యక్తులు అక్కడ గుమికూడడం జరిగింది. వారు కూడ ఆ ఇరువురి సంభాషణలను విని చాలా ప్రభావితులైనారు. వారి ఇమాం గారు కూడ చాలా ప్రభావితులైనారు. ఆ ఇమాం గారు మన మిష్నరితో మీరు కొన్ని రోజుల తరువాత రండి, ఈ లోగా నేను చుట్టు ప్రక్కల ఉన్నటు వంటి రెండు మూడు గ్రామాల ప్రజలను ఏకం చేస్తాను. అప్పుడు మీరు ప్రచారం చేపట్టండి అని తెల్పినారు. అలా నిర్ణయిత రోజున మన ప్రచార బృంద సభ్యులు అక్కడికి చేరుకున్నారు. అప్పటికే అక్కడ మూడు గ్రామాల ప్రజలు ఏకమై కూర్చున్నారు. వారికి జమాఅత్ బోధనలను గూర్చి వివరించడం జరిగింది. జమాఅత్ స్థాపన యొక్క ఉద్దేశం, వాటి వివరణలను కూడ తెలియజేయడం జరిగింది. ఆ తరువాత చాలా సమయం వరకు ప్రశ్నోత్తరాల కార్యక్రమము నిర్వహించడం జరిగింది. అలా ఆ రోజు గడిచిపోయింది. అలా వారికి అన్ని రకాలుగా సంతృప్తి కల్గిన తరువాత మూడు గ్రామాలకు చెందిన ముగ్గురు ఇమాంలు తమ తమ గ్రామ ముసల్మాను లతో పాటు బైఅత్ చేసి అహ్మదియ్యత్‌ను స్వీకరించారు. అల్లాహ్ తాలా అనుగ్రహం వలన ఆ మూడు గ్రామాలలో మన జమాఅత్‌ను స్థాపించబడింది.

లైబీరియా నుండి ముబల్లిఘ్ గారు ఈ విధముగా వ్రాసారు: కాలా నగూర్ గ్రామానికి జుమా రోజు ప్రచారం చేయడం కోసం వెళ్ళాము. జుమా నామాజ్‌కు రెండు గంటల ముందు నేను ఆ గ్రామానికి చేరుకున్నాను. సంభాషణలు ప్రారంభించగా ఆ గ్రామ ప్రజలు తమ గ్రామ మస్జిద్‌లో జుమా నమాజ్ చదవడం లేదని, సమీపంలో ఉన్నటు వంటి ఒక పెద్ద గ్రామానికి వెళ్ళి అక్కడే జుమా నమాజ్ చదువుతున్నారని తెలిసింది. జుమా నమాజ్‌కు కేవలం ఈ గ్రామం నుండి ఇద్దరు ముగ్గురు మాత్రమే వెళ్ళుచున్నారు. మిగిలిన వారు జుమా నమాజ్ శుభముల నుండి దూరముంటున్నారు. అందుకు కారణం అడిగి తెలుసుకోగా, పెద్ద ఇమాం గారు ఈ గ్రామ మస్జిద్‌లో జుమా నమాజ్ చదువుటకు ముందు మూడు మేకలను కోసి విందు ఇవ్వాలని, అంతేగాకా ఆ మేకలను కోసిన తరువాత వాటి మాంసంలో కొంత భాగం ఇమాం గారికి చేరిన తరువాత అక్కడి గ్రామములో జుమా నమాజ్ చదువించుటకు ఒక ఇమాంను నియమించెదనని తెల్పినాడని ఆ గ్రామ ప్రజలు తెల్పినారు. వాస్తవానికి ఆ ఇమాం గారు ఆ గ్రామ ప్రజలను తమ ఆధినంలో ఉంచు కొనుటకు అలా చెప్పడం జరిగింది. ఇది తప్పుడు పద్ధతి. నిజానికి ఇస్లాంలో జుమా కొరకు అలాంటి ఏ నిబంధన లేదు. అప్పుడు వారికి జుమా నమాజ్ శుభములను గూర్చి తెలియపర్చడం జరిగింది. అంతేగాకుండా ఈ రోజు ఎలాంటి మేకలను కోయకుండానే మీతో జుమా నమాజ్ చదువించెదమని కూడ తెల్పినాము. కాని వారు గ్రామీణ ప్రజలు కావడం వలన వారిలో అనుమానాలు ఎక్కువగా కలుగసాగాయి. పరిపరి విధాలుగా భ్రమపడ సాగారు. పైగా వారికి ధార్మిక పరిజ్ఞానం కూడ తక్కువగా ఉన్నది. అందుకే వారు మౌల్వీ గారికి వ్యతిరేకముగా నడవడం లేదు కదా? అనే భ్రమకు గురైనారు. ఒకవేళ వారి కోపానికి గురైనచో దేవుని కోపానికి గురి అవుతామని భయపడ సాగారు. మౌల్వీలు వారిని ఈ విధముగానే భయభ్రాంతులకు గురి చేస్తుంటారు. కాని వారికి చాలా వరకు నచ్చజెప్పి చూసినప్పుడు వారు జుమా నమాజ్ చదువుటకు సిద్ధమైనారు. అలా అక్కడ జుమా నమాజ్ చదువించగా, గ్రామ ప్రజలందరు పాల్గొన్నారు. జుమా నమాజ్ తరువాత వారికి జమాఅత్‌ను గూర్చి తెలియజేయడం జరిగింది. ఆపై వారు ప్రశ్నోత్తరాల కార్యక్రమము నిర్వహించారు. ప్రజల హృదయాలలో ఆ గ్రామ పెద్ద ఇమాం గారి ఆలోచనల ప్రభావం ఉన్నందున వాటిని దూరం చేయడం కోసం మన ముబల్లిఘ్‌గారు వారితో ఒకవేళ మీ ఇమాం గారు వచ్చి మీరు జుమా నమాజ్ ఎందుకు చదివినారు అని ప్రశ్నించినచో జుమా నమాజ్ చదువుటకు ముందు మూడు మేకలను కోయవలెనని ఎక్కడ వ్రాసి ఉన్నదో చూపించగలరని మీరు కూడ మీ ఇమాంను ప్రశ్నించమని నేర్పించారు. ఆ తరువాత ఆ గ్రామములో జుమా నమాజ్ చదివినట్లుగా ఆ పెద్ద ఇమాం గారికి తెలియగానే వారు అక్కడికి చేరుకొని వారిని మందలించి వారిపట్ల చాలా కోపాన్ని ప్రదర్శించారు. అందుకు గ్రామ ప్రజలు జుమా నమాజ్ చదువుటకు మూడు మేకలను కోయవలెననే ఆదేశం ఎక్కడ వ్రాసి ఉన్నదో చూపించమని ప్రశ్నించారు. ఆ తరువాత మన ముబల్లిఘ్ గారు ఆ గ్రామ ప్రజలలో ఒకరికి జుమా నమాజ్ ఎలా చదువించాలో నేర్పించారు. అలా ఆ గ్రామములో క్రమం తప్పకుండా జుమా నమాజ్ చదువించడం జరుగుతుంది. ప్రజలు కూడ ఆ ఇమాం గారిని వదిలి వేశారు. మౌల్వీలు నేర్పించినది కాకుండా జమాఅత్ అహ్మదియ్యా నేర్పించునదే నిజమైన ఇస్లాం బోధనలు అని వారు తీర్మాణించుకున్నారు. అల్లాహ్ తాలా అనుగ్రహము వలన వారిలో అనేక మంది బైఅత్ చేసి అహ్మదియ్యత్‌లో చేరినారు. అలా అల్లాహ్ తాలా అనుగ్రహము వలన ఆ గ్రామములో కూడ జమాఅత్ స్థాపించ బడింది.

చిత్ర విచిత్రమైన పద్ధతులను పాటిస్తున్నారు. ధర్మము పేరుపై మౌల్వీలు ప్రారంభించారు. ఇలాంటి ధార్మిక అవగాహన లేని వారికి, ధర్మము అంటే తెలియని వారిని వీరు తప్పుడు మార్గంలో నడిపిస్తున్నారు.

ఫల్బాయిన్ నుండి మన ముబల్లిఘ్ గారు ఈ విధముగా వ్రాసారు: సాలోపెనింగ్ ప్రాంతం కఠినత్వం గల ముస్లిం ప్రాంతం. ఆ ప్రాంతంలో తబ్లీఘ్ జమాఅత్ వారి కార్యకలాపాలు ఎక్కువగా కొనసాగుతుంటాయి. ఆ ప్రాంతంలో మన ముఅల్లిమ్ గారి అత్తగారి బంధువులు కూడ ఉంటున్నారు. ముఅల్లిమ్ గారు తమ అత్తగారి బంధువులకు జమాఅత్‌ను గూర్చి పరిచయం చేయగా వారి నుండి సుముఖత లభించింది. ఫలితముగా ఆ ప్రాంతంలో జాతీయ స్థాయిలో ప్రచార కార్యక్రమమును ఏర్పాటు చేశారు. ముగ్గురు ముఅల్లిమ్‌లు మరియు ముగ్గురు ప్రచార కర్తలతో కూడిన ఒక బృందాన్ని వారం రోజుల పాటు ఆ ప్రాంతంలో ప్రచారం చేయుటకు పంపించారు. సాధరణముగా ఎదురయ్యే విధముగానే స్థానిక ముస్లింల నుండి వ్యతిరేకత ఎదురైనది. వారి వ్యతిరేకత ఎదురైనా కూడ 23 మంది ఆ ప్రాంతానికి చెందిన వారు అల్లాహ్ తాలా అనుగ్రహంతో బైఅత్ చేసి జమాఅత్‌లో చేరినారు.

సెనిగాల్ నుండి మన అమీర్ గారు ఈ విధముగా వ్రాసారు: తాంబా కొండా అనే రీజన్‌లోని ఒక గ్రామానికి మన ప్రచార బృంద సభ్యులు చేరుకున్నారు. అక్కడికి చేరుకున్నాక అక్కడ ఉన్నటు వంటి తేజానియా మరియు మురీదియా అనే రెండు వర్గాల మధ్య మొదటి నుండే చర్చలు జరుగుతున్నాయని తెలుసుకున్నారు. అక్కడి ఇమాం గారు మన బృంద సభ్యులలో ఒకరితో “ఈ రెండు వర్గాల వారు అసత్యులు, ఒక స్వచ్ఛమైన ఇమాం అవతరించెదరనే విషయాన్ని మేము విన్నాము. కావున మేము వారి కొరకు ఎదురు చూస్తున్నాము. మేము వారిని స్వీకరించెదము” అని తెల్పినారు. మన బృంద సభ్యులు అక్కడి వారికి జమాఅత్‌ను గూర్చి పరిచయం చేయగా, అక్కడి వారితో ప్రశ్నోత్తరాల కార్యక్రమము కూడ కొనసాగింది. మన బృంద సభ్యుల వద్ద గౌ॥ మౌలానా నజీర్ ముభష్షిర్ గారి పుస్తకము అల్ ఖౌలు అస్సరిహ్ ఫి జహూరుల్ మహ్ది వల్ మసీహ్ మరియు ఖాయిదహ్ యస్సరనల్ ఖుర్ఆన్

కూడ ఉన్నాయి. ఆ రెండింటిని అక్కడి ఇమాం గారు కొనుగోలు చేశారు. మన బృంద సభ్యులు వారికి ప్రచారం చేసి తిరిగి వచ్చారు. రెండు రోజుల తరువాత అక్కడి ఇమాం గారు ఫోన్ చేసి మన బృంద సభ్యులను ఆహ్వానించారు. వచ్చేటప్పుడు వారికి మండుంగా భాషలో అనువదించబడిన పవిత్ర ఖుర్‌ఆన్ కూడ కావాలని కోరినారు. రెండవ సారి మన బృంద సభ్యులు అక్కడికి చేరుకోగా, వారు మన బృంద సభ్యులతో మేము ఏ జమాఅత్ కొరకు వేచి యున్నామో ఆ జమాఅత్ అహ్మదియ్య జమాఅత్‌యే అని అర్థమైనది. ఎందుకనగా నేను మా భాషలో అనువాదించిన మీ పుస్తకాలను మరియు మీరు అనువాదం చేసిన పవిత్ర ఖుర్‌ఆన్‌ను చదివినాము అని తెల్పినారు. అలా అల్లాహ్ తాలా అనుగ్రహం వలన ఆ గ్రామ ముస్లిం సభ్యులందరు బైఅత్ చేసి జమాఅత్‌లో చేరినారు. అలా ఆ గ్రామములో జమాఅత్‌ను స్థాపించడం జరిగింది. అక్కడి వారికి ఖాయిదాహ్‌లు మరియు పవిత్ర ఖుర్‌ఆన్ గ్రంథాలను అందించడం జరిగింది. తద్వారా వారు ఖుర్‌ఆన్ చదవడం నేర్చుకో సాగారు.

గోయిటే మాలాకు చెందిన అమీర్ గారు ఈ విధముగా వ్రాసారు: గోయిటే మాలా నుండి 10 కిలోమీటర్ల దూరంలో ఉన్నటు వంటి కోబాన్ నగరం ఉన్నది. ఈ మధ్య కాలంలో మొదటి సారిగా ఆ నగరవాసులకు జమాఅత్‌ను గూర్చి తెలియజేయడం జరిగింది. ఆ నగరంలో రెండు సార్లు పర్యటించి నగర వాసులకు జమాఅత్ సందేశం అందించారు. వారిని గోయిటే మాలా వార్షిక బహిరంగ సభలో పాల్గొనుటకు కూడ ఆహ్వానించారు. ఆ నగరం నుండి ఒక కుటుంబానికి చెందిన ముగ్గురు వ్యక్తులు గోయిటే మాలా వార్షిక బహిరంగ సభలో పాల్గొన్నారు. ఆ తరువాత బైఅత్ చేసి జమాఅత్‌లో చేరినారు. అలా ఆ నగరంలో కూడ జమాఅత్‌ను స్థాపించడం జరిగింది. ఆ కుటుంబ సభ్యులు ఆ నగరానికి చెందిన ఇతర కుటుంబీకులకు కూడ జమాఅత్ సందేశాన్ని అందిస్తున్నారు.

సెనిగాల్‌కు చెందిన అమీర్ గారు ఈ విధముగా వ్రాసారు: వారి రీజన్‌కు చెందిన 10 ప్రాంతాలలో వారానికి ఒక గంట సమయం రేడియో కార్యక్రమమును నిర్వహిస్తున్నారు. మరోక గంట నా జుమా ప్రసంగం కూడ క్రమం తప్పకుండా ప్రసారం చేస్తున్నారు. ప్రచారానికి ఇదొక ఉత్తమ మార్గం. ఆ కార్యక్రమములో ప్రజలు ఫోన్ చేసి ప్రశ్నలు అడుగుతుంటారు. ఈ కార్యక్రమము వలన ఆ రీజన్‌లో మరో 20 గ్రామాలలో జమాఅత్‌ను స్థాపించడం జరిగింది. ప్రజలు కేవలం అహ్మదియ్యత్‌లో చేరడమే గాకుండా తమ ప్రాంతాలకు రావాలని ఫోన్ చేసి మరి ఆహ్వానిస్తున్నారు.

కబాబీర్‌కు చెందిన ముబల్లిఘ్ గారు ఈ విధముగా వ్రాసారు: అల్లాహ్ తాలా అనుగ్రహం వలన దక్షిణ ఫాలస్తీన్ నగరంలో కొన్ని సంవత్సరాల నుండి అహ్మదీయులు ఉంటున్నారు. కాని అక్కడ వ్యవస్థ పరమైన జమాఅత్‌ను స్థాపించలేక పోయారు. కాని అల్లాహ్ తాలా అనుగ్రహం వలన ఈ సంవత్సరం అక్కడ వ్యవస్థ పరమైన జమాఅత్‌ను స్థాపించడం జరిగింది. మరియు హ్రజ్రత్ ఇబ్రాహీం అలైహిస్సలాంకు అల్ ఖలీల్ పేరుతో ఒక ప్రాంతం గలదు. ఆ ప్రాంతంలో హ్రజ్రత్ ఇబ్రాహీం అలైహిస్సలాం, హ్రజ్రత్ ఇస్‌హాఖ్ అలైహిస్సలాం, హ్రజ్రత్ యాకూబ్ అలైహిస్సలాం మరియు వారి పవిత్ర భార్యమణుల సమాదులు కూడ ఉన్నాయి. ఇది చాలా పురాతనమైన చారిత్రాత్మక నగరం. ఈ నగరంలో మరియు ఈ నగరానికి చుట్టు ప్రక్కల కూడ మన జమాఅత్‌కు చెందిన 27 మంది సభ్యులు ఉంటున్నారు. అక్కడ జమాఅత్‌ను స్థాపించడం జరిగింది. ఒక అహ్మదీయుడు తన ఇంటి సగ భాగాన్ని మస్జిద్ కోసం కేటాయించాడు. ఫలితముగా అక్కడ క్రమం తప్పకుండా నమాజ్‌లు సల్పుచున్నారు.

ఇప్పుడు నూతనంగా నిర్మించిన మస్జిద్‌లు మరియు జమాఅత్‌కు లభించిన మస్జిద్‌లను గూర్చి వివరించెదను:

అల్లాహ్ తాలా అనుగ్రహం వలన ఈ సంవత్సరం నిర్మించిన, లభించిన మొత్తం మస్జిద్ సంఖ్య 217. వాటిలో 124 మస్జిద్‌లను నూతనముగా నిర్మించగా, 93 మస్జిద్‌లు నిర్మించినవి మనకు లభించాయి. వీటిలో యు.కే, ఫ్రాన్స్, జర్మనీ, భారతదేశం, ఇండోనేషియా, ఘానా, నైజీరియా, సెరలేవన్, బెనిన్, బుకీనాఫాసు, లైబీరియా, ఐవరి కోస్ట్, గని బసావు, తంజానియా, యుగాండా, మాలి కోంగో, కన్సాషా, కేమ్రోన్, సెనిగాల్, గని కనాకరి, టోగోచార్డ్, జింబియా, ఆస్ట్రేలియా మొ॥న దేశాలు గలవు. ప్రపంచంలోని సుమారు అన్ని దేశాలలో ప్రత్యేకించి నాలుగు పెద్ద ఖండాలలో అల్లాహ్ తాలా అనుగ్రహం వలన మనకు మస్జిద్‌లను నిర్మించు భాగ్యం లభించినది.

గోయిటే మాలాలో 31 సంవత్సరాల తరువాత రెండవ మస్జిద్‌ను నిర్మించడం జరిగింది. బైతుల్ అవ్వల్ అనే మొదటి మస్జిద్‌ను 1989లో నిర్మించడం జరిగింది. ఆ తరువాత 31 సంవత్సరాలకు కాబాన్ అనే ప్రాంతంలో రెండవ మస్జిద్‌ను మస్జిద్ అన్నూర్ అనే పేరుతో నిర్మించడం జరిగింది. 2015లో కాబాన్ ప్రాంతంలో అహ్మదియ్య సందేశం అందించడం జరిగింది. ఈ ప్రాంతం గోయిటా మాలేలో ఉన్నటువంటి మన కేంద్రం నుండి 328 కిలోమీటర్ల దూరంలో గలదు. ఇందులో 70 కిలోమీటర్ల దూరం పర్వత ప్రయాణంతో కూడినది. మట్టిదారి, ఇరుకుగా ఉంటుంది. ప్రమాధకరంగా కూడ ఉంటుంది. 2019లో మస్జిద్‌కు శంకుస్థాపన చేయడం జరిగింది. ఆ తరువాత అల్లాహ్ తాలా అనుగ్రహం వలన మరియు దేవుని ప్రత్యేక శక్తి బహిర్గతం కావడం వలన ఆ పర్వత మార్గంను ప్రభుత్వం తారురోడ్డుగా వేయించే కార్యక్రమమును చేపట్టింది. నేడు ఆ 70 కిలో మీటర్ల మార్గము ఎంతో వెడల్పుగా, విశాలముగా సౌకర్యవంతముగా గలదు. ఇంకా పనులు కొనసాగుతూనే ఉన్నాయి. ఆ మస్జిద్‌లో 170 మంది నమాజ్ సల్పుటకు అనుగుణముగా నిర్మించడం జరిగింది. మస్జిద్‌పై 8.5 మీటర్ల ఎత్తులో ఒక మినార్‌ను కూడ నిర్మించడం జరిగింది. మస్జిద్ ప్రక్కనే రెండు అంతుస్తుల మిషన్ హౌజ్‌ను నిర్మించడం జరిగింది. గ్రౌండు ఫ్లోర్‌లో గ్రంథాలయం, కార్యాలయములు గలవు. మొదటి ఫ్లోర్ నివాసం కొరకు కేటాయించడం జరిగింది. అదే విధముగా జమాఅత్ పరమైన వంటశాలను మరియు మస్జిద్‌లో వేరు వేరుగా ఉన్నట్లు స్త్రీలకు, పురుషులకు వేరు వేరుగా మరుగుదోడ్లు, స్నానపు గదులను నిర్మించడం జరిగింది. ఈ మిషన్ హౌజ్ ఎత్తైన ప్రాంతంలో ఉండడం వలన దూరం నుండే స్పష్టముగా కనిపిస్తుంది.

నార్వేలోని కర్స్‌చాన్ జమాఅత్ ప్రాంతంలో మస్జిద్ కొరకు ఒక చర్చిని కొనుగోలు చేయడం జరిగింది. ఈ నగరంలో 2017, జులైలో ఒక కంపెనీకి చెందిన ఒక చిన్న కార్యాలయమును కొనుగోలు చేయడం జరిగింది. అక్కడే నమాజ్ సలుపడం, జమాఅత్ కార్యక్రమాలను నిర్వహించడం ప్రారంభించారు. ఆ ప్రాంతంలోనే మస్జిద్‌ను నిర్మించుటకు తగిన ప్రణాళికలు, నిర్మాణ చిత్రాలు మొ॥నవి రూపొందించడం జరిగింది. ఆ ప్రణాళికను అక్కడి ప్రభుత్వ కార్యాలయంలో చూపించి నిర్మాణానికి అనుమతిని కోరగా ఆ ప్రాంతానికి చుట్టు ప్రక్కల ఉన్నవారు అనుమతి ఇవ్వకూడదని వ్యతిరేకించారు. వార్త పత్రికలలో కూడ ఆ వ్యతిరేకతను చాలా పెద్ద ఎత్తులో ప్రచురింపజేశారు. సుమారు 2 సంవత్సరాల వరకు ఈ వ్యతిరేకత కొనసాగింది. ప్రక్కనే ఒక చర్చి కూడ ఉన్నది. ఆ చర్చి వారు కూడ ఆ ప్రాంతంలో మస్జిద్ నిర్మాణంనకు అనుమతిని ఇవ్వకూడదని పెద్ద ఎత్తున వ్యతిరేకతను ప్రదర్శించారు. కాని దేవుని అద్భుత శక్తి ఏ విధముగా తన శక్తిని ప్రదర్శించినదనగా, ఏ చర్చి ప్రజలు మస్జిద్‌ను నిర్మించకూడదని వ్యతిరేకించడం ప్రారంభించారో వారికి వారి చర్చిని కొనసాగించు సామర్థ్యం లేకుండా పోయినది. ఫలితముగా వారు చర్చిని అమ్మివేయాలని నిశ్చయించు కున్నారు. వారు చర్చిని అమ్ముటకు సిద్ధముగా ఉన్నామని కౌన్సిల్‌లో దరఖాస్తూ చేసుకున్నారు. అందుకు కౌన్సిల్ సభ్యులు ఈ విషయంలో జమాఅత్ సభ్యులను సంప్రదించమని, వారికి అమ్మివేయమని సలహా ఇచ్చారు. అందుకు వారు మన ముబల్లిఘ్‌ను సంప్రదించారు. అందుకు వారు పూర్తి స్థాయిలో పరిశీలించి నాకు నివేదికను సమర్పించారు. ఆ తరువాత నా అనుమతితో ఆ చర్చిని మస్జిద్ కొరకు కొనుగోలు చేయడం జరిగింది. అల్లాహ్ తాలా అనుగ్రహం వలన ఈ సంవత్సరం ఫిబ్రవరి 25వ తేదిన చర్చికి చెందిన తాళం చెవులు మనకు అప్పగించారు. మస్జిద్ నిర్మించకూడదని ఏ చర్చి ప్రజలు వ్యతిరేకించారో ఆ చర్చియే అల్లాహ్ తాలా అనుగ్రహం వలన జమాఅత్ మస్జిద్‌గా , మస్జిద్-ఏ-మరియంగా రూపుదిద్దుకొంది. ఆ చర్చిని కొనుగోలు చేసిన ఖర్చులు మరియు

ప్రభుత్వ ఖర్చులన్నియు కలసి మొత్తం 10 మిలియన్ కరోనర్‌లు అయినాయి. ఇవి నార్వే రూపాయలు.

మాల్విలో మొదటి మస్జిద్‌ను నిర్మించడం జరిగింది. ఇది మాలెన్ డిస్ట్రిక్‌కు చెందినది. ఇక్కడి జమాఅత్‌లోనే మొదటిసారిగా మస్జిద్‌ను నిర్మించడం జరిగింది. తంజానీయా అమీర్ గారు ఈ విధముగా వ్రాసారు: మస్జిద్ మరియు మిషన్ హౌజ్ కంటే ముందు ఆ ప్రాంతం వారికి నమ్మకాన్ని కల్పించడం జరిగింది. సుమారుగా గ్రామానికి చెందిన అధికులు మస్జిద్ నిర్మాణం పట్ల హర్షాన్ని వ్యక్తపర్చసాగారు. కాని కొంత మంది దుష్టులు అక్కడ దాడికి ప్రయత్నించారు. నిర్మాణ సామాగ్రిని ఎత్తుకపోయారు. అందువలన పోలీస్ అధికారుల ఆదేశం మేరకు కొంత కాలం మస్జిద్ నిర్మాణాన్ని నిలిపి వేశారు. మరల రెండవ సారి మస్జిద్ నిర్మాణం చేపట్టుటకు ముందు గ్రామీణ ప్రజలను అక్కడి పరిస్థితులను గూర్చి అడిగి తెలుసుకోవడం జరిగింది. ఆపై ఐక్యమత్యంతో మస్జిద్‌ను కాపాడుకోవాలని వారికి శ్రద్ధను కల్పించారు. ఫలితముగా మరల ఇలాంటి ఆటంకాలు రాకుండా చూసుకోవాలని చెప్పారు. అందుకు అందరు ఈ మస్జిద్ మా గ్రామానికి ఎంతో వరప్రదానమైనదిగా భావిస్తున్నామని, అందుకే ఆ నిర్మాణాన్ని పూర్తి చేయాలని, ఎలాంటి ఆవాంచనీయ సంఘటణలు జరుగకుండా చూసుకుంటామని తెలిపారు. ఆ విధముగా అల్లాహ్ తాలా అనుగ్రహం వలన అక్కడి జమాఅత్ సభ్యులు చుట్టు ప్రక్కల వారితో సంప్రదింపులు జరుపుతూ ప్రచార కార్యక్రమాలు కొనసాగించారు. శాంతి యుతమైన, ప్రేమపూర్వకమైన అహ్మదియ్య బోధనలను అనగా స్వచ్ఛమైన ఇస్లాం బోధనలను వారికి తెలియజేశారు. మొత్తానికి ఆ మస్జిద్ నిర్మాణాన్ని పూర్తి చేయడం జరిగింది. ఆపై ప్రారంభోత్సవ కార్యక్రమమును కూడ ఏర్పాటు చేశారు. ఆ కార్యక్రమములో సుమారుగా 450 నుండి 500ల వరకు ప్రజలు పాల్గొన్నారు. వారిలో ఆ రీజన్‌కు చెందిన 13 మంది ప్రముఖులు కూడ పాల్గొన్నారు. పోలీస్ ఇన్స్‌పెక్టర్‌లు, ఇతర మస్జిద్‌లకు చెందిన ఇమాంలు కూడ పాల్గొన్నారు. ఆ సందర్భములో అహ్మదీయేతర సభ్యులు కూడ నిర్మొహమాటంగా " మాకు అహ్మదియ్యత్‌ను గూర్చి చెడుగా చెప్పడం జరిగింది. అనగా వారు ముసల్మానులు కాదని, వారు చేసే ప్రార్థనల విధానం కూడ ముసల్మానుల విధానాలకు భిన్నముగా ఉంటాయని తెలిపారు. కాని ఇక్కడికి వచ్చాక మీరు కూడ ముసల్మానులేనని, పైగా మీరు శాంతిని ఆశించునట్టి ముసల్మానులని అర్థం అయిందని తెలిసింది అని తమ అభిప్రాయాన్ని తెల్పినారు. అలా వివిధ కార్యక్రమాల వలన ఆ ప్రాంతంలోని మూడు గ్రామాల నుండి వెయ్యి మంది వరకు బైఅత్ చేసి జమాఅత్‌లో చేరినారు. వారిలో ఆయా ప్రాంతాలకు చెందిన ప్రముఖులు కూడ ఉన్నారు.

మస్జిద్ బైతుల్ ఆఫియత్ మెక్సికో. మెక్సికో రాజధాని అయినా మెక్సికో నరగంలోఒక భవనాన్ని జమాఅత్ సెంటర్ కోసం కొనుగోలు చేశారు. ఇది మెక్సికో జమాఅత్ కొనుగోలు చేసిన మొదటి ఆస్తి. ఈ భవనం మూడు అంతస్తులతో కూడినది. ఈ భవనానికి చెందిన మొదటి అంతస్తు మస్జిద్ కొరకు, ఈ అంతస్తులో స్త్రీ, పురుషులకు వేరు వేరుగా నమాజ్ ప్రాంగణంలు మరియు గ్రంథాలయము మరియు ఒక కార్యాలయము, కొన్ని గదులు గలవు. ఆ గదులను వివిధ తరగతుల కొరకు ఉపయోగించడం జరుగుతుంది. రెండవ అంతస్తులో మురబ్బి గారి నివాసం గలదు. మూడవ అంతస్తు తరువాత కాలంలో అవసరానికి అనుగుణముగా ఉపయోగించ సాగారు.

బెలిజ్ మరియు ఇతర ప్రాంతాలలో కూడ మస్జిద్ నిర్మాణాలు కొనసాగుతూనే ఉన్నాయి. ఇన్షా అల్లాహ్ అవి కూడ త్వరలోనే పూర్తి అవుతాయి. నిర్మాణాలు కొనసాగుతున్న మస్జిద్‌లు సుమారుగా పూర్తి స్థాయికి చేరుకోబోతున్నాయి. వాటిని గూర్చి నేను ప్రస్తావించడం లేదు.

మాలి అమీర్ గారు ఈ విధముగా వ్రాసారు: మన కేంద్రమైన బంబాకు నుండి మూడు కిలోమీటర్త దూరంలో ఉన్నటు వంటి టేమా జమాఅత్‌లో నాలుగు సంవత్సరాల క్రితం మస్జిద్ నిర్మాణ పనులు ప్రారంభించారు. మస్జిద్ చివరి దశలో ఉండగా అనగా మీనార్ మరియు ప్లాస్టింగ్ , రంగులు వేయడం వంటి పనులు మిగిలినవి. అంతలోనే గ్రామ ముఖ్యాధికారి ఆ నిర్మాణ పనులను నిలిపి వేయాలని ఆదేశించారు. వ్యతిరేకత వలన ప్రజలు గ్రామ ముఖ్యాధికారికి మరియు మేయర్‌కు జమాఅత్‌కు వ్యతిరేకముగా చెప్పారు. మొత్తానికి పనిని నిలిపివేయడం జరిగింది. మూడు సంవత్సరాల వరకు ప్రయత్నించారు. చివరికి మూడు సంవత్సరాల తరువాత గ్రామ ముఖ్యాధికారితో, ఇతరులతో వివిధ సందర్భాలలో సంప్రదింపులు జరిపి వారికి నమ్మకంను కల్పించగా వారు నిర్మాణానికి అనుమతులను ఇచ్చారు. మూడు సంవత్సరాలు ఓర్పుతో ఉన్నందుకు ఆ గ్రామ ముఖ్యాధికారి జమాఅత్ సభ్యులను అభినందించారు. ఆపై ఒకవేళ మీరు ప్రయత్నించినచో పై నుండి ఒత్తిడి తీసుకవచ్చి మస్జిద్ నిర్మాణంను పూర్తి చేసుకొనేవారని కూడ తెలిపారు. మరల వహాబీల గురించి తెల్పుచూ ఇలా అన్నారు: వారిని మస్జిద్ నిర్మించకూడదని అడ్డుకున్నందుకు వారు వారికి తెలిసిన వారి నుండి ఒత్తిడి తీసుకవచ్చి మస్జిద్‌ను నిర్మించుకున్నారు. అలా మీరు కూడ నిర్మించుకోవచ్చును. కాని మీరు ఎంతో ఓర్పును ప్రదర్శించారు. అందువలన మీ గౌరవం పెరిగింది. ఆలస్యముగా అనుమతిని ఇస్తున్నందుకు గ్రామ ముఖ్యాధికారి మరియు వారి సభ్యులు ఎన్నో సార్లు జమాఅత్ వారిని క్షమాపణలు కోరినారు. ఆపై వారు జమాఅత్ సభ్యులతో మీరు త్వరగా మస్జిద్ పనులు పూర్తి చేసుకోవాలని, నమాజ్‌లు ప్రారంభించాలని కోరారు. ఇప్పుడు అల్లాహ్ అనుగ్రహం వలన క్రమం తప్పకుండా మస్జిద్‌లో నమాజ్‌లు సల్పుచున్నారు.

తంజానియాకు చెందిన అమీర్ గారు ఈ విధముగా వ్రాసారు: ఈ సంవత్సరము వారి రీజన్‌లోని రెండు గ్రామాలలో రెండు మస్జిద్‌లను నిర్మించుకొను అవకాశం వారికి లభించినది. మస్జిద్ నిర్మాణానికి ముందు చుట్టు ప్రక్కల ఉన్నటు వంటి సున్ని ముస్లింలు ఆయా గ్రామాలకు వచ్చి అహ్మదియ్య జమాఅత్ ఒక చిన్న పాటి జమాఅత్, దాని వద్ద మస్జిద్ నిర్మించు స్థోమత లేదని, వారు గతంలోనే ప్రక్కనున్న గ్రామాలలో రెండు మస్జిద్‌లను నిర్మించారని, ఇకపై వారు మస్జిద్‌లను నిర్మించ లేరని దుష్ప్రచారం చేయడం ప్రారంభించారు. కాని వారు అలా ప్రచారం చేసిన కొంత కాలానికి ఆ గ్రామములో మస్జిద్ నిర్మాణ పనులు ప్రారంభించడంతో సున్ని ముస్లింలు ఆశ్చర్యపోతూ, వారి వద్ద ఏదో శక్తి ఉన్నది. అందుకే వారు ఇంత త్వరత్వరగా అందమైన మస్జిద్‌లను నిర్మిస్తున్నారు అని ప్రజలలో ప్రచారం మెదలు పెట్టారు. మేము ఇక్కడ ఇప్పటి వరకు నమాజ్ చేయుటకు ఒక టెంట్ కూడ వేయలేదు. ఆ తరువాత వారు ఇతర అన్యహస్త్రాలను ఉపయోగించడం ప్రారంభించారు. అహ్మదీయుల నుండి తమను తాము కాపాడుకోండి అని ప్రజలలో ప్రచారం చేయడం ప్రారంభించారు. వారు ఈ ప్రాంతాన్ని తమ గుప్పట్లోకి తీసుకొనుటకు ప్రయత్నిస్తున్నారు. ఇలా చేస్తారు, అలా చేస్తారు. నమ్మకం కొరకు మస్జిద్‌లను నిర్మిస్తారు అని అసత్యాలు పలుకడం ప్రారంభించారు. మొత్తానికి ప్రజలు వారి మాటలను ఏ మాత్రం పట్టించుకోలేదు.

బుకీనాఫాసూ నుండి మన ముబల్లిఘ్ గారు ఈ విధముగా వ్రాసారు: మస్జిద్ నిర్మాణం చేపట్టిన ఖారి జమాఅత్‌లో ప్రతి జమాఅత్ సభ్యుడు మస్జిద్

| | |
|---|---|
| **ఇమామ్ వాఖ్యములు** | **"ముస్లిములు పవిత్ర ఖుర్‌ఆన్‌ను సంపూర్ణముగా ఆచరించనంత వరకు వారెలాంటి అభివృద్ధి సా ధించరు"<br>(మల్ఫూజాత్ సంపుటి 4 పుట 379)** |

దుఆ ఆశించువారు: *Darga sb, jamat AhmadiyyaVizag (A.P)*

| | |
|---|---|
| **ఇమామ్ వాఖ్యములు** | **"ఇస్లాం నిజమైన విజ్ఞానమును ప్రసా దించును. తద్వారా మానవుని నేర జీవితము మృతి చెందును"<br>(మల్ఫూజాత్ సంపుటి 4 పుట 344)** |

దుఆ ఆశించువారు: *Muhammad Nazeer Ahmad sb, Ameer Zila warangal, (Telangana)*

నిర్మాణంలో ఒక ప్రత్యేక ఉత్సాహాన్ని ప్రదర్శించడం ప్రారంభించాడు. ప్రజలలో చందాలను గూర్చి కూడ ఉత్సాహ పర్చడం జరిగింది. ప్రతి ఒక్కరు తమ తమ విధానంలో ఆ సత్కార్యములో పాల్గొన్నారు. ఒకరోజు ఇద్దరు పెద్ద వయస్కులు వచ్చారు. వారు తమ చేతిలో రెండు కోళ్ళను కొన్ని కోడి గ్రుడ్లను తీసుకవచ్చారు. మా వద్ద కేవలం ఈ రెండు కోళ్ళు మరియు ఈ క్రోడి గ్రుడ్లు మాత్రమే ఉన్నాయి. కావున వీటిని మీరు మా చందాగా స్వీకరించగలరని, మమ్ము ఆ సత్కార్యములో భాగస్వాములను చేయాలని విన్నవించుకున్నారు. అందుకు మన ముఅల్లిమ్ గారు వారి నుండి వాటిని తీసుకొని వారికి రసీద్‌ను అందించారు.

నేటి నుండి 80 నుండి 90 సంవత్సరాల పూర్వం లేదా 100 సంవత్సరాల పూర్వం ఖాదియాన్‌కు చెందిన పేద అహ్మదీయులు చూపిన ఆదర్శంను 100 సంవత్సరాల తరువాత కూడ ఆఫ్రికాకు చెందిన పేద అహ్మదీయులు చూపసాగారు. ఒకవేళ ఎవరైన విజ్ఞతతో కూడిన దృష్టితో చూసినచో, వారిలో స్వచ్ఛస్వభావం ఉన్నచో వారికే వాస్తవం అర్థమవుతుంది. ఇది సత్యం కానిచో మరేమిటి?. ఏ విధముగా త్యాగాలు చేయాలి అనే విషయాన్ని అల్లాహ్ తాలా స్వయముగానే ప్రజల హృదయాలలో నాటుతున్నాడు.

తంజానీయాకు చెందిన రెంగా రీజన్ నుండి మన ముఅల్లిమ్ గారు ఈ విధముగా వ్రాసారు: ఏప్రిల్ 2020లో కొంత మంది యువకులతో కలసి నేను ప్రక్కన ఉన్నటు వంటి గ్రామానికి వెళ్ళాను. అక్కడి గ్రామ సర్పంచి నుండి అనుమతి తీసుకొని మధ్యాహ్నం ఒంటి గంట నుండి సాయంత్రం 6 గంటల వరకు ప్రచార కార్యక్రమమును నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమము తరువాత ప్రశ్నోత్తరాల కార్యక్రమము ప్రారంభమైనది. ఆ కార్యక్రమములో 72 సంవత్సరముల ఒక వృద్ధ మహిళ హలీమా గారు ఒక ఫైల్‌ను తీసుకొని వచ్చి, నేను కూడ ముస్లిం మహిళనే, చాలా కాలం నుండి నేను కూడ ఇక్కడే ఉంటున్నాను. మాగ్రామానికి ప్రచారం కొరకు ఇతరులు రావడాన్ని నేను ఇంత వరకు చూడలేదు. తన చేతిలో ఉన్నటు వంటి ఫైల్‌ను ఇస్తూ ఇది మేము నివాసం ఉంటున్న ఫ్లాట్. ఈ కాగితాలు ఆ ఫ్లాట్‌కు చెందినవి. మీ జమాఅత్ ఇక్కడ స్థాపించబడినప్పుడు, మస్జిద్ నిర్మాణం చేయడం కొరకు మా ఫ్లాట్ మీకు అంకితం చేస్తున్నాము. అన్ని రకాల హక్కులను నేను మీకు ఇస్తున్నాను అని తెల్పినారు. ఫలితముగా ఆ గ్రామములో జమాఅత్ స్థాపించిన తరువాత అక్కడి యువకులతో స్వచ్ఛంధముగా మస్జిద్ నిర్మాణ పనులు చేపట్టారు. ఇటుకల బట్టిని కూడ సిద్ధము చేసుకున్నారు. ఈ పనులలో ఆ వృద్ధ మహిళ కుమారుడు కూడ పాల్గొన్నాడు. ఇలా అల్లాహ్ తాలా సత్య స్వభావికుల హృదయాలలో సహకార దృక్ఫథాన్ని కల్పిస్తాడు.

అదే విధముగా బుకీనాఫాసూకు చెందిన కారి జమాఅత్ సభ్యురాలైన జీనత్ గారు అనబడే మహిళ బి.ఏ పరీక్షలో ఉత్తీర్ణత సాధించిన తరువాత రెండు సంవత్సరాలు వరుసగా నర్సింగ్ కోర్స్ కొరకు ప్రవేశ పరీక్షలు వ్రాస్తూనే వచ్చారు. కాని ఆశించిన మేరకు ఫలితాన్ని సాధించలేక పోయారు. వారు ఇలా తెల్పినారు: ఒక ప్రైవేట్ నర్సింగ్ స్కూల్‌లో ప్రవేశం పొందుటకు నేను నా భర్త ఇరువురము డబ్బును జమ చేయడం ప్రారంభించాము. ఈ మధ్య కాలంలో కూడ ప్రవేశ పరీక్షకు హాజరు అవుతూనే ఉన్నాను. కాని ప్రవేశం లభిస్తుందనే నమ్మకం మాత్రం లేకుండెను. ఆ సమయంలోనే కారిలో జమాఅత్ మస్జిద్ కొరకు చందాలు జమా చేయుచున్నారు. అందుకు మేము చదువు కోసం జమా చేసిన నగదును చందాగా చెల్లించాము. నర్సింగ్ చదవాలనే కోరికను కొంత కాలానికి వాయిదా వేసుకున్నాము. అలా రెండు వారాలు కూడ గడవక ముందే హెల్త్ డిపార్ట్‌మెంట్ నుండి నాకు ఒక ఫోన్ వచ్చింది. అందులో వారు నన్ను నర్సింగ్ కోసం ఎంపిక చేశారని, అందుకు తగిన ఖర్చులన్ని ప్రభుత్వమే భరిస్తుందని తెలిపారు. ఇలా అల్లాహ్ తాలా ప్రజల విశ్వాసాన్ని పటిష్టం చేసే అద్భుత మార్గాలను కూడ తెరిచాడు.

అల్లాహ్ తాలా అనుగ్రహం వలన ఈ సంవత్సరం 97 మిషన్ హౌజ్‌లను నిర్మించడం జరిగింది. మిషన్ హౌజ్ లేదా తబ్లీఘ్ సెంటర్‌ల నిర్మాణంలో ఘూనా మొదటి స్థానంలో ఉన్నది. ఆ తరువాత ఇండోనేషియా, భారతదేశం, సెరలేవన్, కోంగో, కోన్సాషా, కోంగో, బ్రెజిల్, బుకీనాఫాసూ, అయివరికోస్ట్, మాలితో పాటు ఇతర దేశాలు కూడ ఉన్నాయి. ఆస్ట్రేలియా, బంగ్లాదేశ్, బెలీజ్, కెనడా, గేంబియా, గొయిటా మాలా, ఘని బసావు, మిసడోనియా, మాల్వి, నార్వే, సౌత్ మెటోంగా, టర్కి వంటి దేశాలలో కూడ ఒక్కొక్క మిషన్ హౌజ్‌లను ఈ సంవత్సరం నిర్మించడం జరిగింది.

తంజానీయాలోని సీమియో రీజన్‌కు చెందిన మన ముఅల్లిమ్ గారు ఈ విధముగా వ్రాసారు: గత సంవత్సరము స్థాపించిన జమాఅత్‌లలో ఈ సంవత్సరము మస్జిద్‌లను మరియు మిషన్ హౌజ్‌లను నిర్మించడం జరిగింది. ఆ క్రమంలోనే ఒక క్రైస్తవ ఫాద్రి ఈ మిషన్ హౌజ్‌ను ఎవరి కోసం నిర్మిస్తున్నారని ప్రశ్నించగా, జమాఅత్ ముఅల్లిమ్ కొరకు అని సమాధానం ఇవ్వగా, వారు ఆశ్చర్యానికి గురైనారు. ఆ గ్రామములో క్రైస్తవులకు చెందిన ఆరు చర్చీలు గలవు. ఆ క్రైస్తవులు చాలా కాలం నుండి ఆ గ్రామములోనే ఉంటున్నారు. అయినా కూడ వారిలో ఏ ఒక్కరికి కూడ తమ చర్చికి చెందిన ఫాద్రి కొరకు ఇంటిని నిర్మించలేదు. నిశ్చయముగా మీరు మీ ధార్మిక గురువుకు చాలా గౌరవాన్ని ఇస్తున్నారు. అందరిని ప్రేమించు- ఎవ్వరిని ద్వేషించకు అనే నినాదానికి అనుగుణముగా మీరు నడుచుకుంటున్నారు. ఈ ఉదాహరణను ఇతరులు కూడ ఆచరించినచో బాగుంటుంది.

జమాఅత్ అహ్మదియ్యకు ఉన్నటు వంటి ప్రత్యేకత శ్రమాధానం. ఈ సంవత్సరం ఆఫ్రికాలోని అనేక దేశాలలో మస్జిద్‌లను, మిషన్‌హౌజ్‌లను నిర్మించడం జరిగింది. వాటితో పాటు ఇతర కార్యక్రమాలను కూడ చేపట్టారు. 148 దేశాల నుండి లభించిన నివేదికల ప్రకారం114 దేశాలలో మొత్తం 41111 సార్లు శ్రమాధానం చేశారు. వాటి వలన 52 లక్షల 13వేల అమెరికన్ డాలర్లను పొదుపు చేయడం జరిగింది. ఆఫ్రికాలో నిర్మిస్తున్న మస్జిద్‌ల ఖర్చులను చూసినచో శ్రమాధానం వలన పొదుపు చేసిన డబ్బుతో ఆఫ్రికాలో 10 మస్జిద్‌లను నిర్మించు భాగ్యమును అల్లాహ్ తాలా మనకు అనుగ్రహించాడు. అలా అల్లాహ్ తాలా మన డబ్బులో కూడ శుభములను చేకూర్చుతున్నాడు.

కేంద్ర ప్రతినిధుల పర్యటనలు కూడ గలవు. ప్రపంచంలోని అనేక దేశాలలో కేంద్ర ప్రతినిధులు పర్యటనలు చేశారు. అల్లాహ్ తాలా అనుగ్రహం వలన మంచి ఫలితాలు వచ్చాయి. ఆ పర్యటనల వివరాలు చాలా ఎక్కువగా ఉన్నాయి. అందుకే వాటిని వదిలి వేస్తున్నాను.

రఖీమ్ ప్రెస్ ద్వారా ఆఫ్రికాలో కూడ పనులు చక్కబడుతున్నాయి. యు.కే ఆధ్వర్యంలో ఆఫ్రికాలో కూడ అనేక దేశాలలో రఖీమ్ ప్రెస్ ద్వారా ప్రచురణలు జరుగుతున్నాయి. ఈ సంవత్సరము మన రఖీమ్ ప్రెస్ ద్వారా 3 లక్షల 60 వేల 240 పుస్తకాలను ప్రచురించడం జరిగింది. ఇవియే గాకుండా మువాజినాయే మజ్‌హబ్, అన్నుస్రత్ సంచిక, వఖ్ఫే నౌ సంచికలు మరియం, ఇస్మాయిల్‌లతో పాటు పాంప్లెట్స్, జమాఅత్ కార్యాలయాలకు చెందిన స్టేషనరికి చెందిన ప్రతులను కూడ ఈ ప్రెస్‌లోనే ప్రచురించడం జరిగింది. యస్సర్నల్ ఖుర్ఆన్‌లో ప్రచురించిన ముద్రణను మన్సూర్ ముద్రణ అని నామకరణం చేయడం జరిగింది. ఈ సంవత్సరము ఆ ముద్రను అనుసరించే పవిత్ర ఖుర్ఆన్‌ను కూడ ముద్రించడం జరుగుతుంది. ఇందుకై గత 6, 7 సంవత్సరాల నుండి కృషి చేయడం జరుగుతుంది. ఈ బాధ్యతను ఖాదియాన్ ప్రెస్‌కు అప్పగించడం జరిగింది. తద్వారా మన జమాఅత్‌కు మన్సూర్ అనే ఒక ప్రత్యేక ముద్రణ అందుబాటులో ఉంటుంది. నజారత్ ఇషాఅత్ వారు ఈ బాధ్యతను ఎంతో ఉత్తమముగా నిర్వహించారు. అల్ హందులిల్లాహ్. ఎంతో అందముగా, ఆకర్షించునట్టుగా పవిత్ర ఖుర్ఆన్‌ను ముద్రించడం జరిగింది. రంగులతో

**ఇమామ్ వాఖ్యములు**

"ముస్లిములు పవిత్ర ఖుర్ఆన్‌ను సంపూర్ణముగా ఆచరించనంత వరకు వారెలాంటి అభివృద్ధి సాధించరు"

(మల్ఫూజాత్ సంపుటి 4 పుట 379)

SUFI AHMAD Sb. Jama'at Ahmadiyya Penugonda, Dist: West Godawari (Andhra Pradesh)

కూడిన బార్డర్, అట్టకూడ చాలా అందముగా ఉన్నాయి. యు.కేకు అందించిన ప్రతులు చాలా త్వరగా అమ్ముడుపోయాయి. త్వరలోనే మనం రెండవ ముద్రణ కూడ ముద్రించవలసి వస్తుందనే నమ్మకం కల్గుతుంది. చూడచక్కని ముద్రణ. అట్ట మరియు లోపలి అక్షరమాల, కాగితం వంటివి చాలా గొప్పగా ఉన్నాయి. ప్రత్యేకించి బైడింగ్ చాలా బాగుంది. నేను ముందుగా తెల్పినట్లుగా పవిత్ర ఖుర్‌ఆన్ ముద్రణను కూడ యస్సర్నల్ ఖుర్‌ఆన్ ముద్రణకు అనుగుణముగానే ముద్రించడం జరిగింది. ఆ ముద్రణకే మన్జూర్ అని నామకరణం చేయడం జరిగింది. జమాఅత్ అహ్మదియ్యకు ఒక ప్రత్యేక ముద్రణ గలదు, ఆ ముద్రణ మరెక్కడ అందుబాటులో లేదు. చదవటానికి కూడ చాలా సులువుగా ఉంటుంది. నేను ముందుగా తెల్పినట్లుగా భారతదేశంలోని ఖాదియాన్‌కు చెందిన నజారత్ ఇషాఅత్ వారు ఎంతో కృషి చేశారు. అదే విధముగా ఇక్కడి రఖీమ్ ప్రెస్‌లో సహాయం చేయడం కోసం టర్కికి చెందిన అహ్మదీయ మిత్రులు ముహమ్మద్ గారు కూడ చాలా కృషి చేశారు. ఇన్షా అల్లాహ్ ఇకపై అనువాదంతో ప్రచురించునట్టి పవిత్ర ఖుర్‌ఆన్ గ్రంథమును కూడ ఈ అక్షర మాలతోనే ముద్రించడం జరుగుతుంది. అదే విధముగా హజ్రత్ మౌల్వీ షేర్ అలీ గారి ఆంగ్ల అనువాదం కూడ మన్జూర్ అక్షర మాలతోనే అతి త్వరలోనే ముద్రించడం జరుగుతుంది. అదే విధముగా హజ్రత్ మీర్ ముహమ్మద్ ఇస్‌హాఖ్ గారి పద అనువాదంను కూడ ఈ ముద్రణతోనే ముద్రించబడును. ఇందుకోసం కూడ ప్రయత్నాలు జరుగుతున్నాయి. పాకిస్తాన్‌లో మనకు ఖుర్‌ఆన్ చదవడం, ముద్రించడంలో ఎన్ని ఆటంకాలను కల్పిస్తున్నారో అల్లాహ్ తాలా అంతకు రెట్టింపు స్థాయిలో మనకు మార్గాలను సుమగం చేస్తున్నాడు.

ప్రస్తుతం రఖీమ్ ప్రెస్ ఇంగ్లాండ్ ఆధ్వర్యంలో ఆఫ్రికాకు చెందిన 8 దేశాలు ఘానా, నైజీరియా, తంజానియా, సెరలేవన్, అయివరి కోస్ట్, గెంబియా, బుకీనాఫాసు మరియు బెనిన్‌లో కూడ ఈ ప్రెస్ పని చేస్తుంది. పరికరాలను కూడ వారికి అందించడం జరిగింది. ఇక్కడ వారు ప్రచురించుకున్న పుస్తకాల సంఖ్య ఆరు లక్షల 12 వేలకు పైగా ఉన్నాయి. ఇవియే గాకుండా పత్రికలు, సంచికలు, ప్రచార పాంప్లెంట్స్ మొ॥వాటి సంఖ్య 94 లక్షల 85వేలు. ఈ మధ్య కాలంలో గేంబియాకు చెందిన ప్రైవేట్ పనులతో పాటు, గెంబియాకు చెందిన ఆరోగ్యశాఖ మంత్రిగారి ఆదేశం మేరకు కోవిడ్-19కు చెందిన జాగ్రతలతో కూడిన పాంప్లేట్స్‌ను కూడ ప్రచురించి ప్రభుత్వానికి అందించడం జరిగింది. ఎందుకనగా మిగిలిన ప్రింటింగ్ ప్రెస్ అన్ని మూసివేయబడ్డాయి. ప్రభుత్వం మనలను సంప్రదించి ప్రచురించమని కోరగా వాటిని ప్రచురించి ప్రభుత్వానికి సహాయం చేయడం జరిగింది.

వకాలతే ఇషాఅత్ వారి ప్రచురణను చూసినచో 93 దేశాల నుండి అందిన నివేదిక ప్రకారం 407 వివిధ రకాల పుస్తకాలను అదే విధముగా 42 భాషలలో వివిధ పాంప్లెట్స్, ఫోల్డర్స్‌లు కలిపి 42 లక్షల 56వేల 659 సంఖ్యలో ప్రచురించడం జరిగింది. ఇందులో చాలా దేశాలు గలవు. వారి లీస్ట్ చాలా పెద్దగా ఉన్నది.

వివిధ దేశాలలో ప్రాంతీయ పరంగా జమాఅత్ సంచికల ప్రచురణలు.

నేడు ప్రపంచమంతట 94 భాషలో శిక్షణలతో కూడిన, విజ్ఞాన పరమైన వ్యాసాలను ప్రచురిస్తున్న పత్రికలు, సంచికలు ప్రచురించ బడుతున్నాయి. 29 భాషలలో పత్రికలు, సంచికలు ప్రచురించ బడుతున్నాయి. 25కాదు 29 భాషలలో ప్రచురించబడుతున్నాయి.

వకాఅతే ఇషాఅత్ నివేదికా: వకాఅతే ఇషాఅత్‌లో తర్సీల్ అనే ఒక ప్రత్యేక శాఖ గలదు. ఈ శాఖలో 24 భాషలో 1 లక్ష 90 వేలకు పైగా పుస్తకాలను వివిధ దేశాలకు ఇక్కడి నుండి పంపిణి చేయడం జరిగింది. ఇవియే గాకుండా వివిధ దేశాలలో 709 రకాల శీర్షికలతో పుస్తకాలను మరియు పాంప్లెట్స్, ఫోల్డర్స్‌లు 63 లక్షల 87వేల సంఖ్యలో ప్రచురించి ఉచితముగా పంపిణి చేశారు. వాటి వలన ప్రపంచములో లక్షలాది మంది వరకు జమాఅత్ సందేశం అందించబడింది.

వకాఅతే తస్నీఫ్ యు.కే నివేదిక: ఈ సంవత్సరం ఇటాలియన్ భాషలో పవిత్ర ఖుర్‌ఆన్ పున:పరిశీలన చేయబడింది. ఆ ఫైల్‌ను ప్రచురించడం కొసం కూడ పంపించడం జరిగింది. ఈ సంవత్సరము సహి బుఖారి యొక్క షరహ్ కూడ సిద్ధము చేయబడింది. 11 భాగాలలో విభజించి, యు.కే నుండి ప్రచురించడం జరుగుతుంది. అదే విధముగా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి రచన ఇజాజుల్ మసీహ్ కూడ ఆంగ్ల భాషలో ఈ సంవత్సరం ప్రచురించడం జరిగింది. అత్మామే హుజ్జత్ మరియు జంగే ముఖద్దస్‌ల ఆంగ్ల అనువాదం కూడ పూర్తి అయినది. ఇన్షా అల్లాహ్ అతి త్వరలో ఈ పుస్తకాలను కూడ ప్రచురించబడును. రుహాని ఖజాయిన్‌కు చెందిన 10వ సంపుటి మినహా మిగిలిన 22 సంపుటిలు ఇంగ్లాండ్ నుండి ప్రచురించబడుతున్నాయి. ఇన్షా అల్లాహ్ ఈ 10వ సంపుటి కూడ ప్రచురించబడినచో మొత్తం 23 సంపుటిలకు 23 సంపుటిలు ఇక్కడే అందుబాటులోకి వచ్చును. 2019- 20ల మధ్య 36 దేశాలు మరియు 8 డెష్కుల నుండి వచ్చిన నివేదిక ప్రకారం 33 భాషలో 154 రకాల ఫోల్డర్స్‌లను తయారు చేశారు. ఇందులో ఆంగ్లము, స్పేయినీస్, లిట్యూవన్, లుగాండా, ఫార్సి, జర్మన్, బ్రిమ్జ్, ఫ్రెంచ్, హౌసా, అరబి, సవాహేలి, ఇండోనేషియన్, ఉర్దు, చైనీస్, బ్రోండి, మెండికా, మెసిడోనైన్, టోంగా, పోర్తగేజి, ఇబ్రాని, డచ్, కరోషియన్, రిఫోలా, బంబాలూజి, అల్బానియన్, రష్యన్, బంగ్లా, యూరోబా, వలఫ్, నయాన్‌జతాయి, నారోయజైన్ మొ॥నవి గలవు.

యూక్రేయిన్ నుండి ఒక మిత్రులు దమిత్రో గారు గత సంవత్సరం జల్సాకు వచ్చారు. అప్పటికి వారు అహ్మదీయులు కాదు. కాని వారు జల్సాలో పాల్గొన్నప్పుడు అంతర్జాతీయ బైఅత్ కార్యక్రమములో పాల్గొని వారు కూడ బైఅత్ చేశారు. ఎంతో అనుభవజ్ఞులు, విశ్లేషకులు, ధార్మిక విజ్ఞానంలో మంచి అవగాహన కల్గినవారు. వారు ఇక్కడికి వచ్చినప్పుడు నాతో కలిసారు. అప్పుడు నేను వారితో ఇస్లాం తత్వజ్ఞానంను చదవమని తెలిపాను. వారు చాలా గొప్ప విద్యావేత్త, మంచి పరిశీలకులు. వారు తిరిగి వచ్చి ఇలా అన్నారు: నేను ఆ పుస్తకాన్ని చదవడం ప్రారంభించి ఒకే సారి ఆ పుస్తకాన్ని పూర్తిగా చదివాను. పుస్తకాన్ని చదివిన తరువాత హజ్రత్ మిర్జా గులాం అహ్మద్ ఖాదియాన్ గారు కేవలం ఒక ఆధ్యాత్మిక వేత్తయే గాకుండా వివిధ ధర్మాల పరిజ్ఞానంను కల్గిన మహోన్నతులనే విషయాన్ని గ్రహించాను. నేను నా జీవితంలో అనేక పుస్తకాలకు రివ్యూ వ్రాసాను. కాని వాటి నుండి నేను ఎలాంటి నూతన విషయాలను గ్రహించలేదు. కాని ఇస్లాం తత్వజ్ఞానం నుండి నేను ఎంతో విజ్ఞానాన్ని నేర్చుకున్నాను. ఈ పుస్తకమును గూర్చి రివ్యూను మాత్రం తెలివితో గాకుండా నా మనస్సు మరియు ఆధ్యాత్మిక ధర్పణంతో వ్రాస్తున్నాను. మరల వారిట్లన్నారు.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇస్లాంను పునరుద్దరించడం కోసం, ముస్లిం సమాజ సంస్కరణ కోసంఒక ప్రత్యేక కార్యాచరణను చేపట్టారు. ఒక ధార్మిక పునరుద్దరణ అనునది ఆ మతానికి చాలా ముఖ్య క్రియాశీలత అనుటలో ఎలాంటి సంశయం లేదు. ఈ కోణంలో మనం మధ్య యుగాన్ని చూసినచో యూరప్‌లో సంస్కరణ చర్యలు చేపట్టుటకు పూర్వము క్రైస్తవుల విశ్వాసం, నమ్మకంలో చాలా ఆశాంతి ఏర్పడింది. అదే విధముగా మసీహ్ మౌవూద్ అవతరించనంత వరకు ఇస్లాం ధర్మ పరిస్థితి కూడ ఇలాగే ఉంటుంది.

మరల వారిట్లన్నారు. నాకు ప్రత్యేకముగా ఆ పుస్తకములో బాహ్య స్థితి గతులు, సుగుణాల వివరణ అనే అంశం నాకు చాలా నచ్చింది. మనం మన సృష్టి సిద్ధాంతాన్ని, జీవిత పరమార్థమును, దేవుని ప్రాణుల ప్రాధాన్యతను గూర్చి అర్థం చేసుకోవడం చాలా అవసరం. పైగా ఆ సిద్ధాంతాన్ని గౌరవించాలి. అదే విధముగా మన గుణగణాలను, వాటి ప్రాథమిక సిద్ధాంతాలను అర్థం చేసుకొనుటకు ప్రయత్నించడం కూడ చాలా ముఖ్యం. నేటి కాలంలో మానవున్ని సత్య మార్గం నుండి దూరం చేయు సాధానాలు అనేకముగా ఉన్నాయనే విషయాన్ని మనం మర్చిపోయాము. అందుకే మనం అల్లాహ్ ప్రాణులను గౌరవించడం చాలా ముఖ్యం.

మరల వారిట్లన్నారు. నేను ఆ పుస్తకాన్ని ఆధ్యాయణం చేయుచున్నప్పుడు మీరు మీ ప్రసంగం చివరిలో పలికిన పదాలు నాకు గుర్తుకు వచ్చాయి. ఆ ప్రసంగంలో నేను ఈ విధముగా తెలిపాను. ఇస్లాం ప్రపంచములో ఇస్లాం పట్ల ఏర్పడిన తప్పుడు అభిప్రాయాలను సంస్కరించారు. ఆపై తమ జమాఅత్‌ను కూడ సంస్కరించారు. అందుకు వారు నా పదాలను గుర్తు

చేస్తూ ఆ వాఖ్యాన్ని చదువి వినిపించారు. అనగా వారు (అ) ఇస్లామీయ ప్రపంచములోని ఇస్లాం పట్ల ఏర్పడిన తప్పుడు విషయాలను సంస్కరిస్తూ, తమ జమాఅత్ సభ్యుల సంస్కరణ వైపు కూడ ప్రత్యేక శ్రద్ధ చూపించడం జరిగింది. ఆ పదాలు నాకు గుర్తుకు వస్తున్నాయి. మరల ఇట్లన్నారు: మనలో ప్రతి ఒక్కరు తమ తమ కుటుంబాలను తమ ప్రాంతాలను, తమ దేశాలను సంస్కరించుకున్నచో దాని ఫలితముగా ప్రపంచ విశ్వాస స్థితి సంస్కరించిన వారగుదురు.

మరల ఇట్లన్నారు: మిర్జా గులాం అహ్మద్ ఖాదియాని గారు శారీరక స్థితిగతులను మరియు గుణగణాలను విశ్లేషిస్తూ వైజ్ఞానిక ప్రపంచములో ఒక నూతన విభాగాన్ని తెరిచినారు. నా దృష్టిలో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం అందరి కంటే ముందుగా ఈ జాతీయ పదాలను ఉపయోగించారు. పైగా వాటిని ఎంతో గొప్పగా, అద్భుతమైన విధముగా నచ్చజెప్పారు.

మరల వారిట్లు తెల్పినారు: వైజ్ఞానికి ప్రపంచములో ఒక అనుభవజ్ఞుడిగా, ఒక తత్వవేత్తగా ఈ పుస్తకాన్ని చదవడం నాలో చాలా తృప్తిని కల్గించినది. కావున నా సలహా ఏమిటనగా, అహ్మదియ్య జమాఅత్ ఈ పుస్తకాన్ని అసంఖ్యాకముగా ప్రచురించి, వివిధ భాషలలో అనువదించినచో బాగుటుంది. తద్వారా ప్రజలు ఈ పుస్తకాన్ని అధ్యాయనం చేసి ఎక్కువ సంఖ్యలో ధర్మము మరియు విశ్వాసం మరియు నిజమైన సత్యతను గూర్చి తెలుసుకో గలుగుతారు.

నేపాల్‌లో ఒక ప్రొఫేసర్ గారికి వర్ల్డ్ క్రైసెస్ అండ్ దా పాత్‌వే టూ పీస్ అను పుస్తకమును అందులో నేను వివిధ సందర్భాలలో ఇచ్చినటు వంటి ప్రసంగాలను జమ చేయడమైనది బహుకరించగా వారిట్లన్నారు. నేటి పరిస్థితుల దృష్ట్యా ఈ పుస్తకం చాలా ఆవశ్యకత కల్గినది. ఆ పుస్తకములోని అనేక వాఖ్యములకు వారు గుర్తులు పెట్టారు. ఆపై వారు ఇలా అన్నారు. నేను ఈ వాఖ్యములను శీర్షికలుగా ఉపయోగించ దలిచాను. ఎందుకనగా ఈ విషయాలను ప్రపంచములో వ్యాపింపజేయవలసిన అవసరం ఎంతైన గలదు. ప్రపంచ మొత్తానికి ఎన్నో అమూల్యమైన విషయాలను ఈ పుస్తకములో తెలుపడం జరిగింది. మరల వారిట్లు తెలిపారు: ఈ పుస్తకం చాలా గొప్పది. నా మిత్రులకు కూడ నేను ఈ పుస్తకాన్ని అధ్యాయనం చేయుటకు ఇస్తాను అని కూడ తెలిపారు.

మరల నేపాల్‌కు చెందిన మరొక ప్రొఫేసర్ డాక్టర్ గోవిందా గారు ఈ పుస్తకమును గూర్చి చర్చిస్తూ ఇలా అన్నారు. నేను ఈ పుస్తకాన్ని చదివినాను. ఇలా ఒక ముస్లిం సమాజానికి చెందిన ఒక నాయకుడు ప్రపంచ శాంతి కొరకు ప్రయత్నించడం ముస్లిమేతర ప్రపంచాన్ని ఆశ్చర్య పరుస్తుంది. మరల వారిట్లు తెలిపారు. ప్రపంచములో ముస్లిములకు చెందిన 73 వర్గాలు గలవు. పైగా ఇస్రాయిలీలతో వారికి ధార్మిక మరియు రాజకీయ శత్రుత్వం కూడ గలదు. ఇలాంటి పరిస్థితులలో ముస్లిం నాయకుని వైపు నుండి ప్రపంచ శాంతి స్థాపన కొరకు ఇస్రాయిలి దేశ ప్రధాన మంత్రికే లేఖ వ్రాయడం ఎంతో సహసంతో కూడిన పని. అదే విధముగా అహ్మదియ్య జమాఅత్ ఖలీఫా ఈరాన్ ప్రధాన మంత్రికి, వారిని ఉద్దేశిస్తూ లేఖ వ్రాయియం నిజానికి నన్ను చాలా అబ్బురపర్చింది. మరల ఇలా అన్నారు: "ప్రపంచ సంక్లిష్టత మరియు శాంతి మార్గము" పుస్తక అధ్యాయనం చేయడం వలన ముస్లిమేతరులకు ఇస్లాం శాంతి యుత సందేశాన్ని తెలుసుకోవడానికి, అర్థం చేసుకోవడానికి సహాయకంగా నిలిచింది. అహ్మదియ్య జమాఅత్ ఇతర ముస్లిం వర్గీయుల కంటే ముందే శాంతిని ఆధారం చేసుకొని ప్రపంచం ముందు తమ అభిప్రాయమును ప్రవేశపెట్టినది. జమాఅత్ అహ్మదియ్య తెల్పినట్లుగానే ఖుర్ఆన్ మజీద్ బోధనలకు అనుగుణముగా నడుచుకున్నచో ప్రపంచములో శాంతి స్థాపించబడుతుంది. నిశ్చయముగా ఈ విషయాన్ని ఎవరు వ్యతిరేకించ లేరు.

మరల నేపాల్‌కు చెందిన మరొక మిత్రుడు ఒకసారి మన బుక్‌స్టాల్‌కు వచ్చాడు. ఈ పుస్తకాన్ని చూసి ఈ పుస్తకమును గూర్చి ఈ విధముగా తెలిపారు. ఈ పుస్తకములో ఇస్లాం యుద్ధానికి ఎందుకు, ఎప్పుడు అనుమతినిస్తుంది? అనే ప్రశ్నను లేవనెత్తడం జరిగింది. ఇది చాలా ప్రముఖమైన ప్రశ్న. ఈ ప్రశ్నకు నేను చాలా కాలం నుండి సమాధానమును అన్వేషిస్తున్నాను. నేడు నాకు ఆ సమాధానము లభించినది.

మరల ఇండియాలోని జార్ఖండ్‌లో ఒకసారి బుక్‌ఫేయిర్ ఏర్పాటు చేయగా, ఒక మిత్రుడు అక్కడికి వచ్చాడు. అతడు ఇస్లాంను గూర్చి చాలా ఈర్ష్యపూరిత భావాలను కల్గి ఉండేవాడు. రావడంతోనే అతడు ఇస్లాం మరియు హజ్రత్ ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం జీవితంపై రకరకాల ఆరోపణలు చేయడం ప్రారంభించాడు. అతడు ఇస్లాంకు వ్యతిరేకమైన పుస్తకాలను చదివినాడు. అందుకోసమే ఇలా ఆరోపణలు చేయసాగాడు. కాని వారికి ఇస్లాంను గూర్చిన నిజమైన బోధనలను పరిచయం చేయగా వారు ప్రభావితులైనారు. ఆపై ఇలా అన్నారు. నాకు ఇప్పటి వరకు ఇస్లాంను గూర్చిన సరైన పరిజ్ఞానం లేదు. ఇకపై నేను మీ లిటరేచర్స్‌ను చదువుతాను . అందుకు వారికి అనేక పుస్తకాలతో పాటు ప్రపంచ సంక్షోభం మరియు శాంతి మార్గం అనే పుస్తకాన్ని కూడ ఇవ్వడం జరిగింది. కావున ఆ మిత్రుడు మరుసటి రోజున వచ్చి నేను శాంతి స్థాపన మార్గము పుస్తకాన్ని కొంత భాగం చదివాను. చాలా బాగుంది. దాని వలన నాలో ఉన్నటు వంటి అనేక ప్రశ్నలకు సమాధానం కూడ లభించాయి అని కూడ తెలిపాడు. అలా ఆ మిత్రుడు నేటికి జమాఅత్‌తో సంప్రదింపులు జరుపుతున్నాడు.

అదే విధముగా మన ముబల్లిఘ్ గారు కిరిబాతి నుండి ఈ విధముగా వ్రాసారు: ఇక్కడి ప్రజలు ముసల్మానులు పరస్పరం హతమార్చుకుంటారు అనే భావనను కల్గి యున్నారు. కాని అది తప్పుడు అభిప్రాయమని నేడు అనేక మందికి తెలిసింది. ముసల్మానులను ఈ దేశంలోకి ఎందుకు అనుమతించారు? వారిని వెంటనే తిరిగి పంపించాలని చివరికి దేశ ప్రదానిపై ఒత్తిడి చేయగా, ఆ దేశ ప్రదాని నేను పవిత్ర ఖుర్ఆన్‌ను చదివాను. ఇస్లాం ధర్మము ఒక శాంతియుత ధర్మము. నేను వారిని తిరిగి పంపను అని సమాధానం ఇచ్చారు. అల్ హంద్‌లిల్లాహ్. దేశ ప్రదానిని కొన్ని సార్లు కలుసుకొని వారికి ఇస్లాం యొక్క స్వచ్ఛమైన బోధనలను గూర్చి పరిచయం చేయడం జరిగింది. ప్రస్తుతం అహ్మదియ్య జమాఅత్‌యే ఆ దేశంలో ఇస్లాంను గూర్చిన ప్రచారం చేస్తుంది.

మరల షియనిగా ప్రాంతంలో పర్యటిస్తున్న సమయంలో ఆ ప్రాంతీయ ముబల్లిఘ్ గారు అక్కడి చైర్మన్‌ను కలిసినారు. వారు నాస్తికులే అయినను అర్థం చేసుకోగల మనస్థత్వం, వివేకం గలవారు. మరల ఇలా అన్నారు. నేను వారికి దేవున్ని విశ్వసించవలసిన అవసరం, ధర్మమును ఆచరించవలసిన ఉపయోగంను గూర్చి తెలియజేశాను. మాటా మంతి మధ్యలో వారు ఇలా అన్నారు. నేను మా సమాజంలో ఒక గొప్ప పదివిని చేపట్టుచున్నాను. నాకు ఇద్దరు భార్యలు. పిల్లలు ఉన్నారు. దేవుని విశ్వసించకుండానే నా జీవితం బాగుగా కొనసాగుతుంది. అలాంటప్పుడు నేను ఎందుకు దేవుడిని, ఒక మతాన్ని నమ్మాలి?. అని ప్రశ్నించారు. అందుకు మన ముబల్లిఘ్ గారు హజ్రత్ ఖలీఫతుల్ మసీహుస్సాని రజియల్లాహు అన్‌హు గారి పుస్తకము "దైవ నిదర్శనం " లో పేర్కొన్నటు వంటి అనేక ఆధారాలను ఉదాహరణలతో పాటు వినిపించడం జరిగింది. హజ్రత్ ఖలీఫతుల్ మసీహుస్సాని రజి గారి రెండు గొప్ప పుస్తకాలు ఇవి. ప్రతి అహ్మదీయుడు ఈ పుస్తకాలను చదువవలెను. ఆ ఉదాహరణలను విన్న తరువాత వారు నేను ఇస్లాం అహ్మదియ్యత్‌ను స్వీకరించుటకు సిద్ధముగా ఉన్నాను అని తెల్పినారు. ఆపై మన ముబల్లిఘ్ గారితో ఇలా అన్నారు. మీ సంభాషణల వలన నా మనస్సు తృప్తి చెందినది. ఒకవేళ ధర్మము ఈ విధముగానే దేవుని నిదర్శనంను గూర్చి తెల్పినచో ఖచ్చితముగా మనం ఆ ధర్మాన్ని స్వీకరించాలి. ఆపై వారికి బైఅత్ నిబంధనలను చదివి వినిపించడం జరిగింది. అలా వారు తమ ఎనమిది మంది పిల్లలతో పాటు అహ్మదియ్యత్‌లో ప్రవేశించారు. అల్ హందులిల్లాహ్. వారు క్రమం తప్పకుండా జుమా నమాజ్ చదువుటు వస్తుంటారు. పైగా జమాఅత్ వ్యవస్థతో పూర్తి స్థాయిలో సంప్రదింపులు కొనసాగిస్తున్నారు.

లీఫ్‌లెట్స్ పంపకాల కార్యక్రమము:

ఈ సంవత్సరము 111 దేశాలలో సామూహికముగా 93 లక్షల 57 వేలకు పైగా లీఫ్ లెట్స్‌ను పంచడం జరిగింది. వాటి వలన 2 కోట్ల 27 లక్షల

మంది జమాఅత్ సందేశం చేరింది. ఈ కార్యక్రమములో జర్మని దేశస్తులు అందరి కంటె ఎక్కువగా అనగా 25 లక్షల లీఫ్‌లెట్స్‌ను పంచడం జరిగింది. ఆ తరువాత యు.కే దేశస్తులు 13 లక్షలు, ఆస్ట్రేలియా దేశస్తులు 8 లక్షలు మరల హాలెండ్ దేశస్తులు 4 లక్షలు, ఫ్రాన్స్ దేశస్తులు 3 లక్షలు, కెనడా దేశస్తులు 3 లక్షల సంఖ్యలో అదే విధముగా ఇతర దేశస్తులు కూడ లక్షల సంఖ్యలో లీఫ్‌లెట్స్‌ను పంచిపెట్టారు.

ఆఫ్రికాలో పంచిపెట్టిన దేశాస్తులలో తంజానియా సుమారు 2 లక్షలు పంచిపెట్టి మొదటి స్థానంలో గలదు. తరువాత స్థానంలో బెనీన్ గలదు. వీరు కూడ సుమారుగా ఆ స్థాయిలోనే పంచిపెట్టారు. మరల బుకీనాఫాస్, నైజీరియా, నైజీరియా, కోంగో కంషాస వంటి దేశాలు గలవు. ఆ తరువాత భారత్ దేశంలో 4 లక్షల 46 వేలకుపైన లీఫ్‌లెట్స్‌ను పంచిపెట్టారు.

తంజానియాకు చెందిన మారా రిజన్ ముఅల్లిమ్ గారు ఇలా వ్రాసారు: ఒక గ్రామానికి చెందిన ముగ్గురు నవయువకులు జమాఅత్‌కు చెందిన కర పత్రాలను చదివి ఫోన్ ద్వారా సంప్రదింపులు జరిపారు. ఆపై జమాఅత్‌ను గూర్చి తెలుసుకోవాలని ఆకాంక్షను బయటపెట్టారు. కొంత కాలం పాటు సంప్రదింపులు జరిపిన తరువాత తమ కుటుంబంతో పాటు బైఅత్ చేశారు. ఆపై తమ గ్రామములో ప్రచార కార్యక్రమము నిర్వహించారు. వారిలో ఒక యువకుడు ఆ గ్రామ చైర్మన్‌గా కొనసాగుతున్నాడు. అల్లాహ్ తాలా అనుగ్రహం వలన ఆ గ్రామంలో ప్రతి ఇంటికి అహ్మదియ్య సందేశం చేరుకుంది. ఇప్పటి వరకు ఆ గ్రామములో 82 మంది బైఅత్ చేశారు. ప్రచారం నిర్వహిస్తున్న సమయంలో వ్యతిరేకత కూడ ఎదురైంది. ఒక రోజు అన్సారుస్సనా వర్గానికి చెందిన జమాఅత్ మౌల్వీ వచ్చాడు. ప్రజల ముందు జమాఅత్‌కు వ్యతిరేకముగా గట్టిగట్టిగా దుర్భాషలాడడం ప్రారంభించాడు. అందుకు ప్రజలు ఇలా గట్టి గట్టిగా దుర్భాషలాడడం మత పండితుల పని కాదు అని స్వయముగా అతడి నోటిని కట్టి పడేశారు. అందుకు అతనిని ధార్మిక చర్చకోసం మరియు జమాఅత్ అహ్మదియ్య బోధనలను అర్థం చేసుకొనుటకు ప్రయత్నించమని ఆహ్వానించడం జరిగింది. అందుకు అతడు ఎలాంటి ఆధారాలు చేపలేకపోయాడు. అందుకని మరల దుర్భాషలాడడం ప్రారంభించాడు. అహ్మదియ్య జమాఅత్ శాంతిప్రదమైన బోధనలు మరియు వాటి వలన ప్రభావితం చెందిన ఒక పెద్ద వయస్కుడు తమ భూమిని జమాఅత్ సభ్యులకు జుమా నమాజ్ చదవడం కోసం ఇచ్చారు. అదే విధముగా అనేక మంది అహ్మదియేతర సభ్యుల పిల్లలు మన శిక్షణా తరగతులలో పాల్గొంటున్నారు. అతడి వ్యతిరేకతయే మన జమాఅత్‌కు ప్రచార హస్తంగా మారిపోయింది.

ఫ్రాన్స్‌కు చెందిన ఒక జమాఅత్ సదర్ ఈ విధముగా వ్రాసారు: తోలోస్ నగరంలోని ఒక వీధిలో ఆదివారం నిర్వహించే వీధిసంతలో లీఫ్‌లెట్స్ పంచిపెట్టే కార్యక్రమమును నిర్వహింయడం జరిగింది. ఆ సమయంలో ఒక మధ్య వయస్కురాలు చిరునవ్వు చిందిస్తూ వచ్చి ఇలా అన్నారు. మీరు నాకు దేశభక్తి మరియు ముసుగుకు చెందిన లీఫ్‌లెట్స్‌ను నేను చదివాను. వాటిని చదవగా చాలా బాగున్నాయి. నేడు ఈ బోధనల అవసరం చాలా ముఖ్యం. ఆపై మీకు ఒక రోజుకు ఎన్ని రూపాయలు చెల్లిస్తారు ? అని అడిగింది. అందుకు మేము ఇది కేవలం దైవ మార్గములో దేవుని ప్రీతి కొరకు చేయు చున్నాము అని సమాధానము ఇవ్వగా వారు చాలా ప్రభావితులైనారు.

ప్రదర్శనశాలలు, బుక్‌స్టాల్స్, బుక్ ఫేయిర్ నిర్వాహణలు:

ఖుర్ఆన్ మజీద్ మరియు జమాఅత్ లెటరేచర్స్‌లతో కూడిన ప్రదర్శన శాలను నిర్వహించడం జరిగింది. ఇప్పటి వరకు అందిన నివేదికల ప్రకారం 7 వేల 5 వందల 40 ప్రదర్శన శాలల ద్వారా మూడు లక్షల 43 వేల మంది వరకు ఇస్లాం సందేశాన్ని చేరవేయడం జరిగింది. ఈ సంవత్సరం ప్రపంచం మొత్తం మీద 1850కు పైగా వివిధ భాషలలో అనువదించబడిన పవిత్ర ఖుర్ఆన్‌ను బహుమానంగా అతిథులకు అందించడం జరిగింది. ఇవియే గాకుండా 5వేలకు పైబడి బుక్‌స్టాల్స్ మరియు బక్ ఫేయిర్ కార్యక్రమాల ద్వారా సుమారు 7 లక్షల 64 వేల మంది వరకు జమాఅత్ సందేశం అందించడం జరిగింది.

లటీవా ప్రాంతానికి చెందిన ముబల్లిఘ్ గారు ఈ విధముగా వ్రాసారు: మా ప్రాంతంలో ఏర్పాటు చేసిన ఒక బుక్‌స్టాల్‌లో ఒక పెద్ద వయస్కులైన వ్యక్తి వచ్చారు. స్టాల్‌లోకి వచ్చారు. ఆ స్టాల్‌లో నా ఫోటోతో కూడిన ఒక పరదా తిరుగుతోంది. ఆ పరదాపై అనేక ఇస్లామీయ విషయాలు ప్రదర్శించ బడుతున్నాయి. వాటిని వారు చదువుతూనే ఉన్నారు. ఆ స్కోల్‌పై పట్టి నడుస్తుంది. ఆ తరువాత ప్రతి పదంపై తన వ్రేలుతో సంజ్ఞ చేస్తూ రష్యన్ భాషలో చాలా బాగుంది, మొత్తానికి నిజాన్నే పలికారు. అని సంతోషంతో అన్నారు. అలా మరో ఇద్దరు మహిళలు కూడ అక్కడికి వచ్చి దిబాచ తఫ్సీరుల్ ఖుర్ఆన్‌తో పాటు మరికొన్ని ఇతర పుస్తకాలు కొనుగోలు చేశారు. ఆపై మీరు చాలా మంచి పనులు చేస్తున్నారు అని జమాఅత్ సభ్యులను కొనియాడారు.

డిసంబర్ 2019లో నూరుల్ ఇస్లాం శాఖ భారత్ ఆధ్వర్యంలో ఒక బుక్‌పేయిర్‌ను నిర్వహించడం జరిగింది. ఆ ఫేయిర్‌కు అక్కడి ఒక హైందవ ఆచార్యుడు వచ్చారు. వారికి ధార్మిక అవగాహన చాలా ఉన్నది. పాఠశాలలను కూడ నిర్వహిస్తున్నారు. వచ్చిన కొన్ని నిమిషాల తరువాత ఖుర్ఆన్ మజీద్‌పై ఆరోపణలు చేయడం ప్రారంభించాడు. ఖుర్ఆన్ కరీం మరియు ఇస్లాం ముసల్మానులను కాకుండా మిగిలిన వారందరిని హతమార్చాలని ఆదేశిస్తుంది అని ఆరోపణ చేయసాగెను. అందుకు వారితో " ఖుర్ఆన్ కరీం మీ ముందు ఉన్నది, అలాంటి ఆదేశం ఎక్కడ ఉన్నదో చూపించండి" అని వారిని అడుగగా, అందుకు వారు నేను ఖుర్ఆన్ మొత్తాని చదివాను. కాని ఆ ఆదేశం ఏ చోట ఉన్నదో నేను ఖచ్చితముగా ఇప్పుడు చెప్పలేను అని సమాధానంను ఇచ్చాడు. అప్పుడు వారికి ఖుర్ఆన్ కరీం బోధనలను, ఇతరులతో ఎలా వ్యవహరించాలి? అనే ఇస్లామీయ బోధనలు మరియు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆదర్శంను తెలియపర్చడం జరిగింది. కొన్ని నిమిషాలు ఇస్లామీయ బోధనలను విన్న తరువాత మరల వారు ఇలా అన్నారు. నేను స్టాల్‌లో కూర్చొని ఇస్లాం మరియు ఖుర్ఆన్ ను గూర్చి మరికొన్ని విషయాలను తెలుసుకోవాలను కుంటున్నాను అని తన అభిప్రాయాన్ని తెలిపాడు. అందుకు వారికి సుమారు 2 గంటల వరకు వారి ప్రశ్నలు మరియు ఆరోపణలకు సమాధానం ఇవ్వడం జరిగింది. అందుకు వారు ఇప్పటి వరకు నేను ఇలాంటి సంతృప్తి కరమైన సమాధానాలను వినలేదు. నేను ఇస్లాంను గూర్చి తెలుసుకొనుటకు అనేక మంది ఉలమాల వద్దకు వెళ్ళాను. ఒక్కొక్కరి ఇంటికి వెళ్ళాను. కాని ఉలమాలు ఎవరు కూడ ఇలా సంతృప్తి కరమైన సమాధానాలు ఇవ్వలేదు. ఫలితముగా నాలో ఇస్లాంను గూర్చి ప్రేమాభిమానం గౌరవంకు బదులు విద్వేషం, విషం నిండిపోయింది. ఫలితముగా నేను మా మిత్రులతో కలసి ఇస్లాంకు వ్యతిరేకముగా ఒక టీ.వి చానెల్‌ను ప్రారంభించాలని ప్రయత్నించాము. ఈ క్రమంలో మేము పనులు కూడ ప్రారంభించాము. కాని మీరు నా ప్రపంచాన్ని మార్చివేశారు. ఇలా వారు తన అభిప్రాయాన్ని ఎంతో స్పష్టముగా తెలియ జేశారు. పైగా వారు వెళ్ళుతూ వెళ్ళుతూ ఈ రోజు తరువాత నేను ఇస్లాం మరియు ఖుర్ఆన్‌కు వ్యతిరేకముగా ఎలాంటి పదాలను పలకను. ఇప్పటి వరకు ఖుర్ఆన్ మరియు ఇస్లాంను గూర్చి నేను రికార్డు చేయించిన కార్యక్రమాలను రద్దు చేయిస్తాను. వాటిని ప్రసారం కాకుండా చూస్తాను. అంతేగాకుండా ఇస్లాం మరియు ఖుర్ఆన్‌ల బోధనలను ప్రసారం చేయిస్తాను అని వాగ్దానం చేశారు. ఇలాంటి ఇస్లాం స్వచ్ఛమైన రూపాన్ని ప్రదర్శిస్తూ అహ్మదియ్య జమాఅత్ శత్రువులను కూడ ఇస్లాంకు అనుబంధీకులుగా మారుస్తుంది. ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం స్థాయి మరియు నడవడికకు చెందిన సరైన అవగాహనను కూడ కల్పించడం జరుగుతుంది. ఈ పేరు ప్రఖ్యాతలు గడించిన ముస్లిం పండితులు స్వయముగా ఇస్లాంకు గుత్తేదారులుగా వ్యవహరిస్తున్నారు. కాని వీరు ఇతరులను ఇస్లాం మరియు ఖుర్ఆన్ బోధనల పట్ల విద్వేషాన్ని కల్పిస్తున్నారు. మనకు వ్యతిరేకముగా ప్రసంగాలు చేస్తున్నారు.

ఆగ్రా బుక్‌ఫేయిర్ సందర్భములో ఒక ప్రాంతీయ పత్రికా అగర్ భారత్ కు చెందిన పాత్రికేయుడు మన స్టాల్‌కు వచ్చాడు. వారితో సంభాషణలు జరిగాయి. వారు ముస్లిం సమాజపు దుర్భర స్థితిని గూర్చి ఆవేదన వ్యక్తం చేశారు. అందుకు అహ్మదియ్య జమాఅత్ ద్వారా అందించే ఇస్లామీయ

EDITOR
SYED RASOOL NIYAZ
Mobile. :+91 9493113322
SUB EDITOR:
MUHAMMAD AKBAR
Mobile. :+91 9948692101
e-mail: badartel001@gmail.com

REGISTERED WITH THE REGISTER OF THE NEWS PAPERS FOR INDIA AT NO: PUNTEL/2016/68817
Weekly BADAR Qadian బదర్ వార పత్రిక
Distt: Gurdaspur (Pb.) INDIA Qadian - 143516 ఖాదియాన్
POSTAL REG NO GDP-38/2020-2022, Vol. 5. Thursday, 10 SEP2020 Issue No. 37.

MANAGER
NAWAB AHMAD
Mobile. : +91 94170-20616
e-mail:managerbadrqnd@gmail.com
website:www.akhbarbadarqadian.in
www.alislam.org/badr

ANNUAL SUBSCRIPTION:Rs.500/- (Per Issue: 9/- ) (WEIGHT: 20-50, grms / issue)

సేవలను గూర్చి తెలియజేశాము. అందుకు వారు చాలా ప్రభావితులైనారు. అందుకు వారు ఇకపై జమాఅత్ చేయు సేవ కార్యక్రమాలలో అన్ని రకాలుగా సహాయ సహకారాలను అందిస్తామని కూడ వాగ్దానం చేశారు. వారు మన తో జరిపిన సంప్రదింపుల ద్వారా మన సందేశాన్ని ఇతర మూడు న్యూస్ చానేల్స్ ద్వారా కూడ ప్రసారం చేయించారు. వారి వలన లక్షల మంది వరకు అహ్మదియ్య జమాఅత్ సందేశాన్ని చేరవేయడం జరిగింది.

అస్సాంలో నిర్వహించబడిన బుక్‌ఫేయిర్ సందర్భములో పి,ఎచ్.డి చేసిన ఆఫ్తాబ్ అహ్మద్ చౌద్రీ గారికి వీరు ఖుర్ఆన్ కంఠస్తులు వీరికి జమాఅత్‌ను గూర్చి పరిచయం చేయడం జరిగింది. చాలా వివరముగా సంభాషణలు జరిగాయి. ఆ సంభాషణల మధ్యలో వారికి మసీహ్ మరణం పట్ల జమాఅత్ సిద్ధాంతంను గూర్చి కూడ తెలియజేయడం జరిగింది. ఖుర్ఆన్ మజీద్ ద్వారానే మసీహ్ మరణంను చూపించడం జరిగింది. అందుకు వారు ఇలా అన్నారు. నిస్సందేహముగా నేను ఖుర్ఆన్ మజీద్‌ను కంఠస్థం చేశాను. కాని నేను ఎన్నడు ఇటువైపు శ్రద్ధను కనబర్చలేదు. మీరు నా కన్నులు తెరిపించారు. నేను పత్రికలలో కూడ ఆర్టికల్స్ వ్రాసాను. ఇకపై నేను ఈ సూక్తులన్నింటిని ఆధారం చేసుకొని పత్రికలో ప్రచురిస్తాను. అస్సంకు చెందిన ముసల్మానులు నన్ను వ్యతిరేకించిన పర్వాలేదు అని అన్నారు.

పీస్ సింపోజియం స్విజర్‌లాండ్ సందర్భములో ఒక ఫాద్రి మిసల్ ఫిషర్ గారు పాల్గొన్నారు. వీరు ఒక స్వచ్ఛంద సమితి నిర్వాహకుడు. వారికి శాంతికి చెందిన ఇక అవార్డును కూడ ఇవ్వడం జరిగింది. మరల ఇలా అన్నారు. అహ్మదియ్య జమాఅత్ వారికి అవార్డు ఇచ్చినందుకు మనస్పూర్తిగా కృతజ్ఞతలు తెలిపారు. ఒక ముస్లిం జమాఅత్ ఒక క్రైస్తవ సమాజానికి చెందిన ఫాద్రి సేవలను గుర్తించి అవార్డును ప్రదానం చేయడం నాకు ఆశ్చర్యాన్ని కల్గిస్తుంది. కావున మీరు ఈ అవార్డును ప్రదానం చేయడం కేవలం శాంతిపరమైన మాటలే గాకుండా నిజానికి కూడ శాంతిని స్థాపించుటకు ప్రయత్నిస్తున్నారని తెల్పుటకు నిదర్శనం. పైగా ఒక చెట్టు దాని ఫలముల ద్వారనే గుర్తించబడుతుంది. ఆ ఫలాలు మీరు నిర్వహిస్తున్నటు వంటి ఈ పీస్ సింపోజియము.

మరల జేంబియా ముబల్లిఘ్ ఇంచార్జ్ గారు ఈ విధముగా వ్రాస్తున్నారు. పీస్ సింపోజియంలో అనేక శాఖలకు చెందిన వివిధ వ్యక్తులు పాల్గొన్నారు. వారిలో పోలీస్ అధికారులు, స్థానిక న్యాయ స్థానపు న్యాయ మూర్తులు. వివిధ ప్రాంతాలకు చెందిన చర్చీల ఫాద్రీలు, ఇతరుల సంస్థలకు చెందిన ప్రతినిధులు పాల్గొన్నారు. వీరే గాకుండా పాఠశాలలకు చెందిన ఉపాధ్యాయులు, స్థానిక మీడియాకు చెందిన ప్రతినిధులు, పార్లమెంట్ సభ్యులు, చుట్టు ప్రక్కల ఉన్నటు వంటి మస్జిద్‌లకు చెందిన ముఅల్లిమ్‌లు పాల్గొన్నారు. వారిలో ఒక చర్చీకి చెందిన ఫాద్రి తన అభిప్రాయాలను ఈ విధముగా తెల్పినారు. మేము చాలా కాలం నుండి ఇలాంటి కార్యక్రమాన్ని నిర్వహించాలని ప్రయత్నిస్తున్నాము. కాని జమాఅత్ అహ్మదియ్య ఈ కార్యక్రమాన్ని చేపట్టి ముందడుగు వేసింది.

చండీఘడ్‌లో ఏర్పాటు చేసిన పీస్ సింపోజియంలో ఒక అఫ్గాన్ మిత్రుడు ఉబైదుల్లాహ్ పాల్గొన్నాడు. వారికి జమాఅత్ బోధనలను గూర్చి పరిచయం చేస్తూ హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను గూర్చి తెలియజేయడం జరిగింది. వారు (అ) మసీహ్ మౌవూద్ మరియు మహ్ది మౌవూద్‌గా వాగ్దానం చేశారని, ఈ శుభవార్తను ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అందించారని తెలియజేసి, ఆ మిత్రుడితో నేటి పరిస్థితులను గమనించి చెప్పండి ఇవి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం అవతరణకు చెందిన కాలం కాదా? అని ప్రశ్నించగా వారి ముఖము ఎర్రగా మారిపోయింది. ఆపై వణుకుతున్న స్థితిలోనే మసీహ్ మౌవూద్ అవతరించారా? ఇది నిజమేనా? అని పదే పదే ప్రశ్నించసాగారు. ఆ తరువాత వారికి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం రచనలలోనే ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వైభవాన్ని తెలియపర్చగా, వారు ఎంతో ఉద్వేగంతో మన జమాఅత్ సభ్యుడిని ముద్దు పెట్టి ఇదియే ఇస్లాం నిజమైన బోధనలు. మీ ద్వారనే ప్రపంచములో వ్యాపిస్తున్నాయి అని కొనియాడారు.

ఫెన్‌లాండ్ నుండి అక్కడి జాతీయ అధ్యక్షులు ఇలా వ్రాసారు: అక్కడ నిర్వహించబడిన పీస్ సింపోజియం నిర్వహించారు. విదేశాంగా మంత్రివర్యుల కార్యాలయంకు చెందిన ఒక రాయబారి గతంలో పాకిస్తాన్‌లో పనిచేసిన వారు పాల్గొన్నారు. వారు ఇట్లన్నారు. మీరు నిర్వహించిన ఈ అద్భుతమైన కార్యక్రమములో పాల్గొనందుకు నాకు చాలా ఆనందముగా ఉన్నది. నేను పాకిస్తాన్‌లోని ఇస్లామాబాద్‌లో 1995 నుండి 1998 వరకు ఫ్రాన్స్ రాయబారిగా సేవలందించాను. ఆ కాలానికి చెందిన అనేక జ్ఞాపకాలు కూడ నేటికి నన్ను అంటి ఉన్నాయి. నాకు మరియు నా కుటుంబానికి అహ్మదియ్య జమాఅత్‌కు చెందిన అనేక కుటుంబాలతో అనుబంధము గలదు. అహ్మదీయులు ఆ దేశాన్ని, ఆ దేశ సరిహద్దులనే కాకుండా, విజ్ఞానం మరియు నైపుణ్యంలతో పాటు ఆర్థిక లావాదేవీలను కూడ విజయవంతముగా కొనసాగించారు. ఇంగ్లాండ్ భారత ఉప ఖండాన్ని పాలిస్తున్నప్పుడు ఆ దేశ ప్రముఖ నగరాలలో సైన్యంగా అహ్మదియ్య జమాఅత్‌కు చెందిన వారే ఉండేవారు. మరల ఇలా అన్నారు: నేను ఇటలీలో కూడ రాయబారిగా వ్యవహరించాను. నేను ఆ ఇటలీలో స్థాపించబడిన మూడవ ప్రపంచ సైన్స్ అకాడమిని కూడ సందర్శించాను. దానిని ప్రముఖ పాకిస్తాన్ శాస్త్రవేత అబ్దుస్సలాం గారు ప్రారంభించారు. పైగా ముస్లిం దేశాలలోనే మొదటి నోబెల్ అవార్డు గ్రహిత. ఆ నోబెల్ అవార్డు విషయం వ్యాపించగా, పాకిస్తాన్‌కు చెందిన జాతీయ మీడియా, వార్త పత్రికలు రేడియో మరియు టీ.విలో ఎంతో గొప్పగా ప్రసారాలు చేయడం, కథనాలను ప్రచురించడం జరిపారు. కాని వారు అహ్మదీయులనే విషయం వారికి తెలియగానే అన్ని రకాల ప్రకటణలు, పొగడ్తలను నిలిపి వేయడం జరిగింది. మరల 1996లో వారు మృతి చెందినప్పుడు వారిని పాకిస్తాన్‌కు చెందిన పంజాబ్ రాష్ట్రానికి చెందిన రబ్వాలో సమాధి చేశారు. సిగ్గు చేటు ఏమిటనగా వారి సమాధి ఫలకంపై ముసల్మాను అనే పదాన్ని తూడ్చివేయడం జరిగింది. మొత్తానికి వారు ఆ నాటి పరిస్థితులను గూర్చి వివరముగా చెప్పుకొచ్చారు.

మొత్తానికి నేడు చారిత్రక పుస్తకాలను మార్చుతున్నారు. పిల్లల మేథస్సు నుండి నిజమైన చరిత్రను చెరిపివేయుచున్నారు. మనం ఏమి అన్నా అనకున్నా ప్రపంచ విద్యావేత్తలు పాకిస్తాన్ నిర్వహనలో అహ్మదీయుల పాత్ర ఎంత ఉన్నది అనేది గ్రహించారు. కాని ఇప్పుడు అహ్మదీయులతో ఎలా వ్యవహరిస్తున్నారు అనే విషయం కూడ గ్రహిస్తున్నారు. గతంలో పాకిస్తాన్ ఏర్పడకూడదని అడ్డుకున్నవారే నేడు పాకిస్తాన్ ఏర్పాటుకు కారకులుగా చెప్పుకొంటున్నారు. మొత్తానికి ప్రతీ పాకిస్తాన్ అహ్మదీయుడు దేశం పట్ల విధేయతను చూపాలి. గతంలో చూపించారు. ఇక ముందు కూడ చూపాలి. ఇన్షా అల్లాహ్. వ్యతిరేకుల ప్రయత్నాలు ఒక రోజు గాలిలో కలిసిపోతాయి. ఇన్షా అల్లాహ్. అల్లాహ్ తాలా సహాయ సహకారాలు మనతోనే ఉంటాయి. నేడు కూడ ఉన్నాయి. వారు చేస్తున్న ప్రయత్నాలు, ఆలోచనలను చూసినచో నేటి వరకు జమాఅత్ కనుమరుగు కావాలి. కాని అల్లాహ్ తాలాయే జమాఅత్‌ను కాపాడుతున్నాడు.

ఈ నివేదికలో ప్రస్తావించని అనేక విషయాలను ఇన్షా అల్లాహ్ తరువాత ప్రస్తావించెదను. ఇన్షా అల్లాహ్.

Printed & Published by: Jameel Ahmed Nasir on behalf of Nigran Board of Badar. Name of Owner: Nigran Board of Badar. And printed at Fazle-Umar Printing Press. Harchowal Road, Qadian, Distt. Gurdaspur-143516, Punjab. And published at office of Weekly Badar Mohallah - Ahmadiyya, Qadian Distt. Gsp-143516, Punjab. India. Editor:Syed Rasool Niyaz